జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 132 | హైదరాబాద్, జులై 26 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ముసురుతో.. శిథిల భవనాలకు ముప్పే..

**మున్సిపల్ అధికారులు గుర్తించిన శిథిల దశలోని భవనాలు**

**ఏళ్లనాటి భవనాలు శిథిల దశకు**

**ఎడతెరిపి లేని వర్షానికి పలుచోట్ల కూలుతున్న గోడలు**

**కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గతంలో 40కు పైగా శిథిల భవనాల గుర్తింపు**

**మున్సిపల్ సిబ్బందితో మరికొన్ని చోట్ల గుర్తించేందుకు కసరత్తు**

**సురక్షిత ప్రాంతాలకు తరలాలని సూచన**

**తాత్కాలిక పునరావాస ఏర్పాట్లకు చర్యలు**




కామారెడ్డి టౌన్, జూలై 21: ప్రతీ సంవత్సరం ముసురు పడితే చాలు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత భవనాల్లో ఉండే వారితో పాటు సమీప ఇళ్లల్లో నివాసం ఉ ండే వారికి దినదిన గండమే. వాన నీటిలో భవనాలు తడిసి గోడలు బలహీనమై కూలే ప్రమాదం ఉ ంది. ఇప్పటికే పలుచోట్ల పాత పెంకుటిళ్లు కూలుతూ వస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలతో పాటు పాత పట్టణంలోని అనేక చోట్ల ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన పెంకుటిళ్లు, ఆర్సీసీ బిల్డింగ్‌లు ఉన్నాయి. వీటిలో చాలా వరకు గతంలోనే మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఆయా ఇళ్లకు ఇప్పటికే అనేక సార్లు నోటీసులు సైతం అధికారులు అందించారు. అయితే నోటీసులు అందించిన సమయంలోనే తాము కూల్చివేస్తామనో లేదంటే ఇక మీదట అందులో ఉండమని ఇంటి యజమానులు చెబుతూ వస్తున్నారు. తీరా వర్షాకాలం దాటిన తర్వాత తిరిగి అందులోనే నివాసం ఉంటున్నారు. ఇక మీదట ఇలాంటి వాటిలో ప్రజలు ఉ ండకుండా పూర్తిస్థాయిలో వారికి నోటీసులు అందించి తగిన చర్యలు తీసుకునేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

**శిథిల భవనాలు గుర్తించేందుకు కసరత్తు**

వర్షాలతో కూలే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కసరత్తు ప్రారంభించారు. గతంలో గుర్తించిన 40కు పైగా ఇళ్లతో పాటు మరికొన్నిచోట్ల ఉన్న భవనాలను సైతం గుర్తించే పనిలో పడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్లా రోడ్డుతో పాటు కసబ్‌గల్లి, గొల్లవాడ, హరిజనవాడ, పెద్ద బజార్‌లతో పాటు తదితర ప్రాంతాల్లో శిథిలమైన భవనాలు చాలా వరకు ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆయా ఇంటి యజమానులకు నోటీసులు అందించేందుకు సిద్ధం అవుతున్నారు.

(మిగతా 2లో..)

## అంటు వ్యాధుల దడ

**ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని తాగునీటి వనరులన్నీ వరదనీటితో కలుషితమయ్యాయి. దీంతో ఏజెన్సీలో ప్రజానీకం అంటు వ్యాధుల భారినపడే ప్రమా దం పొంచి ఉందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ యంత్రాంగం ఆందోళన చెందుతోంది. ఇప్పటికే పలువురు కళ్ల కలకతో ఇబ్బందులు పడుతున్నారు.**



ఆసిఫాబాద్: యేటా వర్షాకాల సీజన్‌లో నీటి సంబంధిత వ్యాధుల ని యంత్రణకు ఎన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌తో ప్రజలు ఇ బ్బంది పడుతున్నారు. జిల్లాలో వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరదలు సంభవించి జిల్లా వ్యాప్త ంగా తాగునీటి వనరులన్నీ కలుషితమైపోయాయి. ఫలితంగా ప్రస్తుతం ఆ నీరు ఉపయోగించేందుకు వీల్లేకుండా ఉంది. దీంతో ప్రజలు నీటి సంబంధిత వ్యాధుల భారిన పడే అవకాశమందని నిపుణలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే స్పష్టం చేసిందని చెబుతున్నారు. దీంతో ఉ న్నతాధికారులు రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు.

**వరద ప్రభావిత ప్రాంతాలపై..**

ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలోనే శనివారం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు అంటు వ్యాధుల భారిన పడకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మందుల కొరత రాకుండా చూడాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా గ్రా మీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున చెత్తాచెదారం పేరుకుపోకుండా చూ డాలని కలెక్టర్ పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులను అరి కట్టేందుకు ప్రతీ శుక్రవారం డ్రై డే నిర్వహించాలని నిర్ణయించారు. అంటు వ్యాధుల ముప్పును నియంత్రించేందుకు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ నియంత్రణ సాధ్యం కావడం లేదు. యేటా వర్షాకాలంలో డయేరియా, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రా ణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధార ణంగా మారింది. మరీ ముఖ్యంగా కనుమరుగైపోయిందని భావించిన మలేరియా మహమ్మా రి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఆసిఫాబాద్ జిల్లాను మలేరియా సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో చేర్చి నియంత్రణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది మారుమూల ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించడం సవాలేనని చెప్పక తప్పదు.

**కళ్ల కలకతో జనం బెంబేలు..**

వర్షాలు, వాతావరణంలో మారుమూల కారణంగా విప రీతంగా బయటికి వస్తున్న కీటకాలతో జిల్లావ్యాప్తంగా జ నం కంటి సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నా రు. పదిహేను రోజులుగా కంటి ఇన్‌ఫెక్షన్లతో జిల్లా వ్యాప్తంగా రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రతిరోజు వందల సంఖ్యలో కంటి సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతూ ప్రైవేట్ వైద్యశాలలకు చికిత్స కోసం వెళుతున్నారు.

(మిగతా 2లో..)

## నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు..

హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా సంస్థలకు బుధవారం, గురువారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటిం చింది. రుతుపవనాల ఎఫెక్ట్, అల్పపీడనం ప్రభావంతో తెలంగా ణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. రోడ్లన్నీ జలమయం అవుతుండ టం, ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఇక ఇప్పటికే కురుస్తున్న వర్షాలకు తోడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధ, గురువారాల్లో అంటే రెండు రోజుల పాటు రాష్ట్రంలోని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని ఆదేశించారు సీఎం. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## అధికారమే లక్ష్యంగా... బీజేపీ హైకమాండ్ పావులు..

**ఈ నెల 29న తెలంగాణకు అమిత్ షా..**



హైదరాబాద్: తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ హైకమాండ్ పావులు కదుపుతోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని.. ఎన్నికలకు వెళ్లాలని కమలనాథులు భావిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో, జిల్లా కమిటీల్లో ఎలాంటి మార్పులు చేయవద్దని పార్టీ రాష్ట్ర సారథి కిషన్ రెడ్డికి పార్టీ హైకమాండ్ సూచించింది. ఎన్నికలను ఎదుర్కొనేందుకు అవసరమైన కమిటీలు వేయాలని భావిస్తున్నారు. ప్రచార కమిటీ, మ్యానిఫెస్టో కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ప్రచార సభల కమిటీ ఇలా 22 కమిటీలను త్వరలోనే ప్రకటించనున్నారు. పోటీ ఎక్కువగా లేని నియోజకవర్గాల్లో ఎన్నికల పనులు ప్రారంభించుకోవాలని ఇప్పటికే సంకేతాలిచ్చారు. ఈ నెల 29న ఖమ్మంలో అమిత్ షాతో భారీ బహిరంగసభకు ముందుగా ప్లాన్ చేసుకున్నారు.భారీ వర్షాల కారణంగా ఖమ్మం సభను వాయిదా వేశారు. అందుకు బదులుగా హైదరాబాద్ లో అమిత్ షా సామాజిక వర్గాల ప్రముఖులతో భేటీ కానున్నారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. ఇటీవల బీజేపీ నేతలు తమ మధ్య ఉన్న లుకలుకలు బయటపెట్టుకోవడం పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. పార్టీని లైన్లో పెట్టడమే ప్రధాన లక్ష్యంగా అమిత్ షా హైదరాబాద్ రానున్నారని సమాచారం. తెలంగాణలో బీఆర్ఎస్ ను ఢీకొట్టడానికి అవసరమైన వనరులు ఏంటీ ? హైకమాండ్ నుంచి ఎలాంటి సహకారం అవసరం ? ఎంత వరకు పార్టీ అధిష్టానం సహాయం చేయగలదు ? ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు ఎలా ఉండాలి ? ఇలాంటి అంశాలపై అమిత్ షా క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపై అమిత్ షాతో చర్చించిన బండి సంజయ్ కు హైకమాండ్ నుంచి మంచి భరోసానే లభించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి అమిత్ షా పర్యటనతో తెలంగాణ బీజేపీలో లుకలుకలు ఏ మేరకు సర్దుకుంటాయో చూడాలి.

## ఆగస్టు 15న 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం..

**పార్టీ శ్రేణులకు ప్రధాని మోదీ పిలుపు..**



ఢిల్లీ: పార్లమెంట్‌లో ప్రతిపక్షాల తీరుపై తూర్పారబట్టారు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి. సమావేశాలు జరుగుతున్న తీరుపై మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు అడ్డుతగలడం చూస్తుంటే రాబోయే సంవత్సరాల్లో శాశ్వతంగా ప్రతిపక్షంలో ఉ ండాలనుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ జోస్యం చెప్పారని అన్నారు. ప్రపంచం మనపై నమ్మకం ఉంచడం గర్వకారణంగా ఉందన్నారు.

(మిగతా 2లో..)

## రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్..

**జోస్యం చెప్పిన బ్రిటన్ ఎంపీ లార్డ్ కరణ్ బిలిమోరియా**




హైదరాబాద్, జూలై 25: 2075 నాటికి ప్రపం చంలోనే భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవ స్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్, గోల్డ్‌మన్ శాక్స్ వంటి గ్లోబల్ సంస్థలు అభిప్రాయపడ్డాయి. ఇప్పుడు అదే అంశాన్ని మరోసారి నొక్కి చెప్పారు బ్రిటన్ ఎంపీ ఒకరు. 2060 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక దేశంగా మారుతుందని జోస్యం చెప్పారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని.. అతి త్వరలో, ప్రపంచంలోని మూడు అగ్రరాజ్యాలలో భారతదేశం

(మిగతా 2లో..)



## మల్కాపూర్ సర్పంచ్ పై జాతీయ ఎస్సీ కమిషన్ లో ప్రజాసంఘాల పిర్యాదు

చేవెళ్ల జూలై 25, (ప్రజాపాలన ):రంగారెడ్డిజిల్లా చేవెళ్ళ మండలం లోని మల్కాపూర్ గ్రామంలో బోనాలపండుగలో కుల వివక్ష ,అంటరానితనాన్ని పాటించి దళితుల పై దాడి చేసిన సంఘటనపై మంగళవారం నాడు డిబిఎఫ్,హెచ్.అర్.ఎఫ్ యం.ఎస్,ఎస్ సంస్థలు జాతీయ ఎస్సీ కమిషన్ లో పిర్యాధు చేశాయి .ఈసందర్భగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మాల్లాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డిని తక్షణమే అరెస్టుచేసి కఠినంగా శిక్షంచి సర్పంచ్ పదవి నుండి తోలగించాలని జాతీయ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ కు విన్నవించామని తెలిపారు.డిబిఎఫ్,హెచ్అర్ ఎఫ్ ,నఫ్,యంఎస్ఎస్ సంస్థలు 2023 జూలై 23 నాడు మాల్కాపూర్ లో దాడికి గురైన బాధితుడు సంజీవ కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలతో కూడిన నివేదిక ను అందజేశారు.జూలై 14 న గ్రామంలో జరిగిన బొనాల పండుగ చూడటానికి దళితుడైన సంజీవ తన మనుమడితో వెళ్ళగా దళితులు బోనాల పండుగకు వస్తారా,చూస్తారా అని సాముహిక దాడికి పాల్పడ్డారని వివరించారు.సర్పంచ్ తో పాటు నిందితులందరి ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. రాజ్యాంగ బద్ద పదవిలో వుంటు కుల వివక్ష పాటించిన సర్పంచ్ ను పదవి నుండి తొలగించాలనిబాధితులైన సంజీవ,శ్రీను,జయమ్మ ల ను కులం పేరుతో దూషించి సాముహిక దాడికి పాల్పడిన నిందితుల పై హత్య ప్రయత్నం కింద సైతం కేసులు నమోదు చేసే విధంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ను,జిల్లా కలెక్టర్ ను ఆదేంచించాలని కొరారు. చట్ట ప్రకారం తక్షణ సహయం,నష్టపరిహారం అందజేసే రంగారెడ్డి జిల్లా కలెక్టర్,సైబరాబాద్ పోలీసు కమిషనర్ లను ఆదేశించాలని సైతం కోరారు. ఈ కార్యక్రమం లో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న అవార్డు గ్రహిత చొక్కంపేట అంజనేయులు, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ కార్యదర్శి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల తంగడపల్లి గ్రామాలలో పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు





చేవెళ్ల జులై 25, (ప్రజాపాలన):చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల మరియు తంగడపల్లి గ్రామములలో వానాకాలం 2023 సీజన్లో రైతులు వేసిన పంటలను పరిశీలించి తగు సూచనలు తెలియజేసిన వ్యవసాయ ఏడీఏ రమాదేవి ఏవో తులసి ఏఈఓ రాజేశ్వర్ రెడ్డితో కలిసి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో నాటిన పొలం నుండి మురుగు నీటిని తీసివేయలని,రాబోవు ఐదు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దున నాటిన వరి పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలన్నారు. వర్షం ఆగిన తర్వాత 53 కిలోల యూరియా 15 కిలోల MOP వేసుకోవాలి. కూరగాయ పంటలకు వర్షాల వలన ఆకుమచ్చ, కాండం తెగుళ్లు సోకుతాయని,వీటి నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తగ సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం రైతులకు బీమా పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల తంగడపల్లి గ్రామంలో రైతులు తదితరులు పాల్గొన్నారు..

## అంటు వ్యాధుల దడ

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఈ కంటి ఇన్ఫెక్షన్ల తీవ్రత అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్ పట్టణంలోని దస్నాపూర్ గ్రామంలోనైతే కంటి ఇన్ఫెక్షన్లతో బాధపడు తున్న వారి సంఖ్య 90 శాతానికి కు పైగా ఉందని చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడిన వారికి కళ్లు ఎర్రబారడం, దురద, కంటి వెంట నీరు కార డం, మంట, వాపు, వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని బా? దితులు చెబుతున్నారు. ఇవన్నీ కూడా అలర్జీ కాన్జుక్టివి టీస్ వ్యాధి లక్షణాలని నిపుణులు చెబుతున్నారు. బ్యాక్టీరి యా కారణంగా ఇన్ఫెక్షన్ సోకుతోందని, వర్షాకాలంలోనే ఈ త రహా కేసులు అధికంగా నమోదు అవుతున్నాయని చెబుతున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఎక్కడా కూ డా కంటి చికిత్సకు అవసరమైన సదుపాయాలు లేకపోవ డం వల్ల బాధితులు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. సీరియస్ కేసులను మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నట్లు చెబుతున్నారు. కాగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇప్పటివరకు ఈ వ్యాధి తీవ్రతపై దృష్టి సారించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఈ వ్యాధిపై కనీస అవగాహన కల్పించే ప్రయ త్నాలు కూడా చేయకపోవడం ఇక్కడి వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని చెబుతున్నారు.

# టైపింగ్ టెస్ట్ స్థానంలో ఇకపై కంప్యూటర్ నైపుణ్య పరీక్ష : జి ఓ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం






విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో నియమితులయ్యే టైపిస్టులకు టైపింగ్ అర్హత స్థానంలో కంప్యూటర్ నైపుణ్య పరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక జి ఓ ను కూడా విడుదల చేసింది. పలు సంఘాలు, ఉద్యోగులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిర్ణయం పట్ల ఎ పి టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ గోపాల్ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైపిస్టుల సర్వీస్ ను రెగ్యులర్, ప్రొబేష నరీ చేసే సమయంలో కంప్యూటర్ పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు.సంఘం రాష్ట్ర నాయకుల కృషితో టైపిస్టులు, స్టెనోగ్రాఫర్లకు ప్రత్యేక వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యపరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు. జూన్ నెలలో ఆఫీస్ సబార్డినేట్లు 8 మందికి టైపిస్టులుగా ఉద్యోగోన్నతి జిల్లా టైపిస్టులు, కల్పించడంతోపాటు కారుణ్య నియామక విధానంలో12 మందిని జడ్పీ ఛైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో మోహన్రావు నియమించారన్నారు. జిల్లాలోఇన్చార్జి టైపిస్టులకు పదోన్నతి కల్పించాలని 2018 నుంచి పోరాటం చేయగా నలుగురు ఆఫీస్ సబార్డినేట్లను టైపిస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించారన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల సంఘం నాయకు లు బి.సి. శంకర్నాయక్, బి. సురేష్ బాబు, చంద్రశేఖర్, వాణి, సూరిబాబు టైపిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆగస్టు 15న 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం..

(మొదటి పేజీ తరువాయి)

మూడోసారి కూడా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అన్నారు. ఎన్డీఏ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గొప్ప సంకల్పంతో, విశ్వాసంతో దాన్ని సంబరాలు చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.సోమవారం మరణించిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త మదన్ దాస్ దేవి, ఈ ఏడాది ప్రారంభంలో మరణించిన గిరీష్ బాపట్తో సహా ముగ్గురు దివంగత ఎంపీలు, రత్తన్ లాల్ కటారియాలకు నివాళులర్పించడంతో పార్టీ పార్లమెంటరీ సమావేశం ప్రారంభమైందని కేంద్ర మంత్రి తెలిపారు .ఎన్డీయే అధికారంలోకి వచ్చి 25 ఏళ్లు అని.. ఈ కూటమి బీజేపీ సీనియర్ నేతలు అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీల వారసత్వం అని ప్రధాని మోదీ అన్నారు. దానిని మనం జరుపుకోవాలన్నారు. ఈ సమావేశాలు నిర్వహించడం నుంచి ఆలోచనల మార్పిడి వరకు ఎన్డీయేను గొప్ప సంకల్పంతో.. విశ్వాసంతో ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ మూడవసారి అధికారంలోకి వస్తే.. దేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో మూడవ ర్యాంక్కు చేరుకుంటుందని ప్రధాని మోదీ కూడా విశ్వాసం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. ఈసారి కూడా ఆగస్టు 15న 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రధాని మోదీ చెప్పారు.. మా మొదటి టర్మ్లో కూడా (ప్రతిపక్షం) మాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చామని, 2019లో మా సీట్లు 282 నుంచి 303కి పెరిగాయని, ఈసారి కూడా అవిశ్వాస తీర్మానం 30 కంటే ఎక్కువ గెలుస్తామని చెప్పారు.

## రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్..

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి అవుతుందని బ్రిటన్ ఎంపీ లార్డ్ కరణ్ బిలిమోరియా అన్నారు.బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్పీఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో లార్డ్ కరణ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ బ్రిటన్ను వెనక్కి నెట్టిందని అన్నారు. చైనాను కూడా భారత్ అధిగమించగలదని ఆయన స్పష్టం చేశారు.వచ్చే 25 ఏళ్లలో భారత జీడీపీ 32 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని.. అప్పుడు భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అన్నారు. తాను మరో అడుగు ముందకు వేసి చెబుతున్నా.. 2060 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని భావిస్తున్నానని బ్రిటన్ ఎంపీ బిలిమోరియా, పీటీఐ వార్తా సంస్థ తెలిపారు. దీని ప్రకారం భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అగ్రగామిగా అవతరిస్తుందన్నారు.కోబ్రా బీర్ వ్యవస్థాపకుడు కరణ్ బిలిమోరియాను బ్రిటన్ లార్డ్ కంట్రీ బిరుదుతో సత్కరించింది. కోబ్రా బీర్ను భారతదేశానికి తీసుకురావాలని యోచిస్తున్న లార్డ్ కరణ్ బిలిమోరియా కూడా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థిల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్మన్ సాక్స్ రెండూ 2075 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అంచనా వేసింది. వారు అందించిన సమాచారం ప్రకారం, 2075లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్- అమెరికా వరుసగా 2,3 స్థానాల్లో ఉంటాయన్నారు. 2075లో చైనా జీడీపీ 57 ట్రిలియన్ డాలర్లు, భారత్ జీడీపీ 52.5 ట్రిలియన్ డాలర్లు, అమెరికా జీడీపీ 51.5 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే, 2075లో గ్లోబల్ టాప్ దేశాల జాబితాలో గణనీయమైన మార్పులు వస్తాయని భావిస్తున్నారు. ఇండోనేషియా, నైజీరియా, బ్రెజిల్లు కూడా అగ్రస్థానానికి వెళ్లవచ్చని అంటున్నారు.

# శిథిల భవనాలకు ముప్పే..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా వ్యాపార సముదాయాలు ఉన్నచోట్ల ప్రత్యేక దృష్టి సారించి సెక్షన్ 182 మున్సిపల్ చట్టం 2019 ప్రకారం శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చివేసి చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. శిథిల భవనాల్లో ప్రజలు ఎవరూ ఉండవద్దని ఏళ్ల నుంచి చెప్పుకుంటూ వస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ సారి కఠినంగా వ్యవహరించనున్నారు.

**తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**

ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున శిథిలమైన భవనాల్లో ఉన్న వారికి నోటీసులు అందించి వారిని మరో భవనాల్లో ఉండేవిధంగా సూచించడం, మరీ పేద పరిస్థితిలో ఉంటే తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. అందుకు గాను ప్రభుత్వ పాఠశాలలు, ఇతర కమ్యూనిటీ భవనం లాంటి వాటిని పరిశీలించి వారిని అందులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రజలు శిథిలదశలో ఉన్న ఇళ్లలో ఉండకుండా సురక్షిత స్థలాలకు చేరితే ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం ఉండకుండా ఉంటుందని కూలేదశలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండడం వల్ల ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వారితో పాటు పక్కన నివాసం ఉండేవారికి సైతం పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయని ఆయా ఇంటి యజమానులు సహకరించాలని కోరుతున్నారు.

**శిథిల భవనాల గుర్తింపునకు చర్యలు చేపట్టాం**

**– గిరిధర్, టీపీవో, కామారెడ్డి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శిథిల దశలో ఉన్న భవనాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది ద్వారా గతంలో గుర్తించిన శిథిల భవనాల యజమానులకు ఆ భవనాలను ఖాళీ చేయాలని సూచిస్తున్నాం. మున్సిపల్లోని అన్ని వార్డులలో శిథిలదశలో ఉన్న ఇళ్లను గుర్తించేందుకు మున్సిపల్లోని ఇతర విభాగాల సిబ్బందిని సైతం వినియోగించుకుని శి?థిల భవనాలను గుర్తించి కూల్చివేస్తాం. పేద ప్రజలకు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసేందుకు పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రజలు శిథిలదశలో ఉన్న భవనాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి.

## త్వరలో కెసిఆర్ చేతుల మీదుగా మీడియా అకాడమీ భవన ప్రారంభోత్సవం : అల్లం నారాయణ



హైదరాబాద్లోని నాంపల్లి చాపల్ రోడ్డులో పాత ప్రెస్ అకాడమీ స్థానంలో నిర్మించిన మీడియా అకాడమీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మంగళవారం భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్, అశోక్ రెడ్డి ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. త్వరలో మీడియా అకాడమీ భవనం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుంటామని తెలిపారు. వేయి గజాల స్థలంలో నాలుగు అంతస్తుల్లో 29548 చదరపు అడుగుల్లో కార్పొరేట్ భవనంలా నిర్మించారన్నారు. భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాత అకాడమీ భవనంలో ఫిబ్రవరి 2015లో జరిగిన అకాడమీ మొదటి సర్వసభ్య సమావేశంలో కొత్త భవనం నిర్మించాలని సూచించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో 2017లో భవన నిర్మాణానికి 15 కోట్లు విడుదల చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ కర్త, కర్మ, క్రియగా ఈ భవనం రూపుదిద్దుకుందన్నారు. భవనంలో జర్నలిస్టుల కోసం నాలుగు తరగతి గదులు, కార్యాలయ సిబ్బంది కోసం ఒక అంతస్తు. రెండంతస్తుల్లో కలిపి 250 మంది కూర్చునే సామర్థం గల ఆడిటోరియం, గ్రంథాలయం, చైర్మన్, తదితరులకు ప్రత్యేక గదులు నిర్మించారని వివరించారు. తరగతి గదుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ప్రత్యేక గదిని కూడా నిర్మించారన్నారు. భవనం పనులన్నీ తుదిదశ కు వచ్చినందున, మిగిలిన అరకొర పనులు పూర్తిచేసి మెరుగులు దిద్దాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వల్ల, జర్నలిస్టుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి వల్ల ఇది సాధ్యమైందన్నారు

## మణిపూర్పై మోదీ మౌనం..

**లోక్భలో అవిశ్వాస తీర్మానానికి విపక్షాల ప్లాన్**




న్యూఢిల్లీ: మణిపూర్ అంశంపై పార్లమెంట్లో రగడ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ప్రధాని మోదీ ఉభయసభల్లో మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే ఆయన మౌనం వీడకపోవడం పట్ల ఆగ్రహంగా ఉన్న విపక్షాలు.. లోక్సభలో కేంద్ర సర్కార్పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇండియా పేరుతో కూటమిగా మారిన విపక్ష పార్టీలు ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.మణిపూర్ అంశం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం వస్తోంది. ఈ నేపథ్యంలో విపక్ష కూటమి ఇండియా కూడా భారీ ఎత్తున నిరసన ప్రదర్శనకు సిద్ధమైంది. ఇవాళ బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విపక్ష పార్టీలపై ప్రధాని మోదీ ఫైర్ అయినట్లు తెలుస్తోంది. విపక్షాలకు చెందిన కొందరు ఎంపీలు.. పార్లమెంట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద గత రాత్రి నుంచి ధర్నా కొనసాగిస్తున్నారు. మూడవ రోజు పార్లమెంట్లో జరిగిన పరిణామాలను వాళ్లు తప్పుపడుతున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్పై సెషన్ మొత్తం సస్పెన్షన్ విధించడంతో ఆయన అక్కడే ధర్నా చేస్తున్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 25 (ప్రజాపాలన,ప్రతినిధి) : పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ. రాజేశ్వర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సం లు వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఆదివాసి గ్రామాల ప్రజలు, పి. టి. జి. ప్రజలు, మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు అందరూ తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 1300 మంది ఓటర్లు దాటినట్లయితే సమీపంలో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఒకే ఇంటిలోని అర్హత కలిగిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి. టి. లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పండ్ల తోటలో పెంపకాన్ని ప్రోత్సహించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**




ఆసిఫాబాద్ జిల్లా జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో రైతులు పండ్ల తోటల పెంపకం పై దృష్టి సారించాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో 1015 ఎకరాలలో పండ్ల తోటలు పెంచడం కొరకు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, ఆ ప్రకారంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో పండ్లతోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు అధిక దిగుబడి సాధించేలా మెలకువలు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, ఉపసంచాలకులు, డివిజనల్ అధికారులు, మండల అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పేరుకుపోయిన చెత్తను తొలగించిన సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ



బోనకల్, జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని తూటికుంట్ల గ్రామ పరిధిలోని సోమవారం కురిసిన అకాల వర్షానికి తూటికుంట్ల, నాగిలిగొండ మధ్యలో ఉన్న వాగు (పాత బంధం), దగ్గర నాచు, చెత్త-చెదారం పేరుకుపోయి వర్షపు నీరు రోడ్డుపై రావడంతో వ్యవసాయ రైతులకు, వాహనాలకు అంతరాయం కలిగింది. ఇది గమనించిన తూటికుంట్ల గ్రామ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ వెంటనే స్పందించి, అక్కడికి చేరుకొని, పరిస్థితులను గమనించి, బ్రిడ్జి కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉంటుందని స్పందించి వెంటనే జెసిబి సహాయముతో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, రైతులకు, వాహనదారులకు కలిగినటువంటి అంతరాయాన్ని, పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించడం జరిగింది. ఇందుకుగాను గ్రామ ప్రజలు రైతులు వాహనదారులు గ్రామ సర్పంచుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ , పాపినేని రమేష్ , పాపినేని అప్పారావు, తుళ్లూరు వెంకటేశ్వర్లు , పాపినేని శ్రీనివాసరావు ,ముత్తారపు బాబు, కోలేటి నరేష్, నోముల పుల్లయ్య, జుంజులూరి కిరణ్ (వీఆర్ఏ), గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్లో మారణకాండకు బాధ్యులు

# టిడిపి వైసిపి కూడ కారణమా..?



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బిజెపి తీసుకునే నిర్ణయాలని రాజ్యసభలో వీగిపోకుండా గెలిపించి, బిజెపి వారికి వెన్నుముకగా మద్దతు నిచ్చిన వైసిపి ,టిడిపి ఓటర్లందరూ కూడా మణిపూర్లో మారణకాండకు బాధ్యులు కాదా అని ప్రజలందరు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. రాజ్యసభలో మద్దతిచ్చిన వైసిపి ,టిడిపి ఇప్పుడు మాట్లాడలేకపోవటం వలన క్విడ్ ప్రోకో తరహాలో సొంత లాభాలు రెండు పార్టీలకు చేకూరలేదా అని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలో మీ సమస్యలకు వెన్నుముకగా నిలిచే పార్టీల ఆవశ్యకత అవసరాన్ని ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదని ప్రజలు రానున్న ఎన్నికలలో ఆ రెండు పార్టీ లకు బుద్ధి చెప్పాలన్నారు.

## ప్రధాని మోడీ పాలన లో మహిళలకు రక్షణ కరువు





చేవెళ్ల జూలై 25, (ప్రజాపాలన):భారతి విద్యార్థి ఫెడరేషన్లి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో మణిపూర్ ఘటనను నిరసిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించి శంకర్పల్లి చౌరస్తా వద్ద నిరసన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బేగరి అరుణ్ కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మణిపూర్ ఎన్నికల సందర్భంగా మణిపూర్ లో బీజేపీ ప్రభుత్వం గెలిపిస్తే శాంతి భద్రతలు నెలకొల్పుతామని సుస్థిర పరిపాలన అందిస్తామని ప్రగల్భాలు పలికిన మోడీ మహిళలను నగ్నంగా ఊరేగింపు చేయడమేనా మోడీ సుస్థిరా పరిపాలన అని ప్రశ్నించారు ఈ దేశంలో బిజెపి మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు ఉన్న అక్కడి ఆందోళనలను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు ఇలాంటి డబ్బులు ఇంజన్ సర్కార్ తెలంగాణలో రాకుండా అడ్డుకుంటామని అన్నారు కేవలం 34 లక్షల జనాభా కలిగిన మణిపూర్ రాష్ట్రాన్ని నరేంద్ర మోడీ కట్టడి చేయకపోతే 140 కోట్ల జనాభాకు మహిళలకు నరేంద్ర మోడీ ఏం భరోసా ఇస్తాడని ప్రశ్నించారు బిజెపి మతోన్మాదం విచ్ఛిన్నకర రాజకీయాలను ఈ దేశంలో ఎస్ఎఫ్ఐ అడ్డుకుంటుందని నిరంతరం వాటిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఏసు, విగ్నేష్ ,సమీర్, కార్తీక్, మనీ ,విష్ణు, భవాని ,శ్రీవల్లి, శిరీష, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ మద్యం అమ్ముతున్న వ్యక్తులు అరెస్టు




మేడిపల్లి, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) :అక్రమంగా డిఫెన్స్ మద్యం బాటిల్ తరలిస్తూ అమ్ముతున్న ఇద్దరు నిందతులను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విశ్వసనీయ సమాచారంపై డీ అరుణ్ కుమార్, డిపి ఈ ఓ, మల్కాజ్గిరి మరియు బి. ముకుంద్ రెడ్డి, ఏపీ %డ% ఈఎస్, మల్కాజిగిరి పర్యవేక్షణలో ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్, హెచ్ బి కాలనీ. వద్ద అక్రమంగా తరలిస్తున్న డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు ఫోర్ వీలర్పై వస్తున్నారని, వాహనాన్ని ఆపేందుకు సిగ్నలింగ్ ఇవ్వడంతో వారు తప్పించుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు కారును ఆపి కారులో వెతకగా (15) బ్లాక్ డాగ్ సెంటెనరీ బాల్క్ రిజర్వ్ బ్లెండెడ్ స్కాచ్ విస్కీ బాటిల్లు (15) 750 మి.లీ. మరియు (9) సిగ్నేచర్ సీసాలు (మాస్టర్ బ్లెండర్లు) అరుదైన విస్కీ ప్రతి బాటిల్ 750 మి.లీ. ఉన్నాయి. వీటితోపాటు మారుతీ సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు నెంబరు టీఎస్ 10 ఈ బి 5905 మరియు నిందితులు రంగప్ప సాయి కుమార్ తండ్రి. సురేందర్, వయస్సు (27) సంవత్సరాలు, . నివాసం, హకీంపేట,, మేడ్చల్ మరియు రెండో నిందితుడు రంగప్ప ఓం ప్రకాష్ గౌడ్తండ్రి ఎల్లయ్య, వయస్సు (64) సంవత్సరాలు, నివాసం మారుతీ నగర్ రోడ్, అల్వాల్, మేడ్చల్ జిల్లా వీరిని అరెస్టు చేశారు. విచారణలో నిందితులు బ్లాక్ డాగ్ మరి ఇతర బాటిల్లను గుర్తు తెలియని డిఫెన్స్ ఆర్మ్డ్ పర్సనల్స్ నుంచి మద్యం బాటిళ్లను రూ. 1800/- %డ% సిగ్నేచర్ మందును ఏరూ. 1200/- కొని వాటిని అవసరమైన వ్యక్తులకు కొంచెం ఎక్కువ రేటుకు విక్రయించే వారిని తెలిపారు. బ్లాక్ డాగ్ ఏ రూ. 1900/- %డ% సిగ్నేచర్ బాటిల్ను ఏ రూ. 1250/- అమ్మేవారిని తెలిపారు వారి జీవనోపాధికి ఈ మార్గం ఎంచుకున్నట్టు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఎస్ చంద్ర శేఖర్ గౌడ్, పి అండ్ ఈ ఐ ఎస్ హెచ్ ఓ ఉప్పల్ మరియు. ఎండి. అబ్దుల్ జబ్బార్, పి అండ్ ఈ ఐ ఎస్ ఎస్ హెచ్ ఓ ఉప్పల్ మరియు శ్రీనివాసులు, పి అండ్ ఈ ఐ ఎస్ ఎస్ హెచ్ ఓ ఉప్పల్ మరియు ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

**పిడిఎస్ యు డివిజన్ అధ్యక్ష,**
**కార్యదర్శి కొజ్జంకి జైపాల్, బొజ్జి శ్రీకాంత్**




చేవెళ్ల జులై 25, (ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రం లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహంలో మరియు మిగతా సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయిని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్, ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం సరైన మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్డి సౌకర్యాలు సరైన విధంగా లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కొన్ని హాస్టల్లో ఇప్పటివరకు నోట్ బుక్స్ కూడా ఇవ్వలేదు అని అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల, మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి సురేష్, ఉన్నారు.

## 20వ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె..

**మద్దతు తెలిపిన ఏ ఐ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి..**



చేవెళ్ల జూలై 25, (ప్రజా పాలన ):చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 20 రోజులకు చేరుకుంది ఈ సమ్మెకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు... ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి గారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధమైనవి ప్రభుత్వం వారికి తక్కువ వేతనాలు ఇచ్చి వారి శ్రమను దోచుకుంటుంది కాబట్టి వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 51 జీవోను రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం ఇవ్వాలని తదితర డిమాండ్లు అన్నిటిని పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, మహిళా సంఘం నాయకురాలు వడ్ల మంజుల మాధవి భవన నిర్మాణ కార్మిక సంఘం మొయినాబాద్ అధ్యక్షులు ప్రభుదాస్ సాయిబాబా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం మొయినాబాద్ మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సన్మానం



మంచిర్యాల బ్యూరో, జూలై 25, ప్రజాపాలన: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన కొయ్యల ఏమాజి, అగల్డ్యూటీ రాజు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు గా ఎన్నికైన పులగం తిరుపతి నీ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ముల్కల మల్లారెడ్డి తో పాటు జిల్లా నాయకులు మున్నా రాజా సిసోడియా, శ్రీనివాస్ తదితరులు మంగళవారం మంచిర్యాల లో ఘనంగా సన్మానించారు. వీరి సేవలను గుర్తించి పార్టీ పదవులు అప్పగించింది అని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ వర్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజు లాల్ యాదవ్, మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, శైలేంద్ర సింగ్, తిరుపతి, మోటపలుకుల తిరుపతి, అజ్మీరా శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, గోవర్ధన్, నరేష్, బొప్పు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 26, జులై 2023

# టీచర్ల రేషనలైజేషన్ అవసరమే

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు ఉండటం లేదు. విద్యార్థులున్న చోట టీచర్లు ఉండటం లేదు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందటం లేదు. 10 మంది విద్యార్థులకు 8 మంది టీచర్లు, 130 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారనే వార్తలు చూస్తున్నాం. ఈ సమస్యను పరిష్కరించాలంటే టీచర్ల రేషనలైజేషన్ తప్పనిసరి. రాష్ట్రంలో 26,074 మండల, జిల్లా పరిషత్ పాఠశాలలున్నాయి. 194 మాడల్ స్కూళ్లు, 475 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలున్నాయి. వీటికితోడు 31 అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 51 సెంట్రల్ స్కూళ్లు, 1002 సంక్షేమ గురుకులాలు, 161 మదర్సాలున్నాయి. వీటిల్లో 30,93,368 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2015 సంవత్సరంలో తొలిసారి ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేశారు. దాదాపు 8 ఏండ్ల తర్వాత ఇప్పుడు ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ చేయాలని విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ నిర్వహించాలంటే ముందుగా ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జరగాల్సిందే. ప్రతి విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యాశాఖ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా జిల్లాల్లోని మండలాన్ని యూ నిట్‌గా చేసుకొని ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నది. తద్వారా తాత్కాలికంగా ఉపాధ్యాయు ల కొరత తీరుస్తున్నది. ఉపాధ్యాయులు అందుబాటులో లేని బడుల్లో విద్యా వాలంటీర్లను నియమిస్తున్నది. దీనికి శాశ్వత పరిష్కారం ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ (టీచర్ల రేషనలైజేషన్). తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2015లో తొలిసారి ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జరిగింది. దాదాపు ఎనిమిదేండ్ల తర్వాత ఇప్పుడు ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ చేయాలని విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీచేయడం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ నిర్వహించాలంటే ముందుగా ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జరుగాల్సిందే. ఈ హేతుబద్ధీకరణ ప్రక్రియ ప్రభావం ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలపై ఎక్కువగా ఉంటుంది. ఉన్న త పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడుంటారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరణ చేస్తారు. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 400కు పైగా ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7 తరగతుల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో రెండు తరగతుల్లో కలిపి 10 మంది విద్యార్థులే ఉన్న బడులు 650 పైగా ఉన్నాయి. పై గణాంకాలను పరిశీలిస్తే ఆ పాఠశాలల్లో విద్యార్థులు తక్కు వ, ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్నట్టుగా అర్థమవుతున్నది. ఇక ఉన్నత పాఠశాలల పరిస్థితిని గమనిస్తే 6 నుంచి 10వ తరగతి వరకు 50 లోపు విద్యార్థులున్న బడులు 500 వరకున్నాయి. పరిస్థితి ఇలా ఉండటం వల్ల ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతున్నది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభు త్వం చర్యలు చేపట్టింది.

ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ ప్రక్రి య చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం 2021 ఆగస్టు 12న మార్గదర్శకాలు విడుదల చేస్తూ జీవో 25ను జారీచేసింది. కొన్ని కారణాల వల్ల ఈ హేతుబద్ధీకరణ ప్రక్రియ అమలుకాకుండా నిలిచిపోయింది. ఈ మార్గదర్శకాల్లో ఒకే ఆవరణ లో పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రాథమికో న్నత పాఠశాలలను కలిపి ఉన్నత పాఠశాలలో విలీనం చేయాలని నిర్ణయించింది. అలాగే ఒకే ఆవాసంలో ప్రాథమిక , ప్రాథమికోన్నత, ఉన్న త పాఠశాలలు ఉంటే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాటిని ప్రాథమిక పాఠశాలలుగా లేదా ఉన్నత పాఠశాలలుగా గాని మార్చాలి. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ చేస్తే సగటున ప్రతి జిల్లాలో 250 మంది ఉపాధ్యాయులకు స్థానచలనం కలుగనున్నదని అంచనా. అంటే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,000 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యే అవకాశం ఉన్నది. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ జరిగితేనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలు తెలుస్తాయి. అప్పుడే నూతన ఉపాధ్యాయ నియామకాల కోసం నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నది. టీచర్ల రేషనలైజేషన్ ప్రక్రియ వల్ల రాష్ట్రంలోని ఒక్క బడి కూడా మూతపడకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఒక టీచర్ ఉం డేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయ పోస్టును మంజూరు చేస్తారు. ఆ తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయిస్తారు. విద్యార్థులు తక్కువ న్న ప్రాథమికోన్నత పాఠశాల 6,7 తరగతుల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాల లో విలీనం చేస్తారు. ఉన్నత పాఠశాలలోని సబ్జె క్టు టీచర్ ఖాళీలను భర్తీ చేయడానికి ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేస్తారు. దీనివల్ల రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో చదివే బడుగు, బలహీనవర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా నూతనంగా 1,14,257 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారు. వారి సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జరగాల్సిందే. హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తికాగానే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సి ఉన్నది. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతోకాలంగా టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదు రుచూస్తున్నారు. పర్యవేక్షణ అధికారుల నియామకాలు చేపట్టాల్సి ఉన్నది. అప్పుడే ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందుతుంది. ప్రభుత్వ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పిం చి, ఉపాధ్యాయులను నియమిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవం సంతరించుకుంటాయి.

# ఉమ్మడి పౌర స్మృతి ఎలా సాధ్యం?




భారత రాజ్యాంగ రచనా కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన మాట, 21వ లా కమిషన్ (2018) చెప్పిన మాట ఒకటే. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) వాంఛనీయమే గానీ, దేశం మొత్తం దీన్ని ఆమోదించడానికి సిద్ధమయ్యేదాకా స్వచ్ఛందంగా అమలుకావాలని అంబేద్కర్ చెప్పారు. ఆర్టికల్ 44లో ఉన్న ఆదేశిక సూత్రాలకి, ఆర్టికల్స్ 25, 29లోని ప్రాథమిక హక్కులకు వైరుధ్యం ఉంది. హక్కులను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది, కాని ఆర్టికల్ 44 ఆదేశిక సూత్రమే కాని ఆదేశం కాదు. తమ మత వ్యవహారాలను నిర్వహించుకునే హక్కు మైనారిటీలకు ఉందని ఆర్టికల్ 25 ప్రకటించింది. భాషా సంస్కృతి పరమైన విభిన్న లక్షణాలను రక్షించుకునే హక్కు ఆర్టికల్ 29 కింద ఉంది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చకుండా, ఈ హక్కులను దెబ్బతీయకుండా యూసీసీ సాధ్యమా? పాకిస్థాన్, బంగ్లాదేశ్, మలేషియా, టర్కీ, ఇండోనేషియా, సూడాన్, ఈజిప్ట్ వంటి అనేక దేశాలు యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేస్తున్నా, మనదేశంలో ఉండే వైవిధ్యానికి వాటితో పోలికలేదు. ఇస్లాం శాసనాలలో ఖురాన్ ఆధారిత మత సంప్రదాయాలే ఎక్కువగా ఉంటాయి. హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ తమ మతాలకు అనుగుణంగా వర్తించే విభిన్న చట్టాలున్నాయి. ముస్లింలు, క్రైస్తవులకు విడివిడిగా స్వంత చట్టాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం కింద వాటిని అమలు చేసుకునే హక్కులున్నాయి. దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వ ఆస్తి, దత్తత వంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. గోవా ఉపయోగించే ఉమ్మడి పౌరస్మృతిని లా కమిషన్ గుర్తుచేస్తున్నది. కానీ, భర్త లేదా భార్య సజీవంగా ఉండగా హిందువులు రెండవ వివాహం చేసుకునేందుకు గోవా పౌరస్మృతి అనుమతిస్తుంది. ఇతర మతాల వారికి ఇటువంటి స్వేచ్ఛ లేదు. కనుక అటువంటి నియమాలను పాటించడం దేశమంతటా సాధ్యం కాదు. మరొక అంశం ఏమంటే, ఈశాన్య రాష్ట్రాలను, ఆదివాసీలు, గిరిజన తెగలను యూసీసీ నుంచి మినహాయించాలని 'పార్లమెంటరీ ప్యానెల్ ఆన్ లా' చైర్మన్ సుశీల్ మోదీ జూలై 3న సూచించారు. ఆరెస్సెస్ కూడా గిరిజనులను 'ఉమ్మడి పౌరస్మృతి' నుంచి మినహాయించాలని కోరింది. కనుక అనేక మినహాయింపులతో ఎన్నికల లక్ష్యంతో ప్రభుత్వం ఏదో యూసీసీని చేయవచ్చు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బల్బీర్ సింగ్ చౌహాన్ నాయకత్వంలోని 21వ లా కమిషన్ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై 2018 ఆగస్టు 31న ఒక విధానపత్రాన్ని విడుదల చేసింది. ముంబై హైకోర్టు న్యాయవాది దుష్యంత్ అరోరా సహా కొందరు ప్రముఖ పౌరులతో కూడిన ముసాయిదా తయారీ బృందం అక్టోబర్ 2017లో ప్రగతిశీలకమైన ముసాయిదా రూపొందించి బల్బీర్ సింగ్ చౌహాన్‌కు సమర్పించినప్పుడు 'హిందూ అవిభక్త కుటుంబం (హెచ్‌యూఎఫ్)ను రద్దును ప్రతిపాదిస్తున్న నిబంధనను చేర్చడం తప్పనిసరా? అలా చేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయడానికి వైవిధ్యపూరిత దేశంలో సమానత్వం, దాంతో మొత్తంమీద ఏకత్వాన్ని కూడా సాధించాల్సి ఉంది. ముంబైలోని 'ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్' అధ్యయనంలో బహుభార్యాత్వం అన్ని మతాలలోనూ ఉన్నదని, కాని ఆ ఆచారాన్ని పాటించేవారు అంతకంతకూ తగ్గిపోతున్నారని దుష్యంత్ అరోరా చెప్పారు. ఈ అధ్యయనం ప్రకారం సర్వేలో పాల్గొన్న ముస్లిం స్త్రీలలో 1.9 శాతం మంది, హిందూ మహిళల్లో 1.3 శాతం మంది తమ భర్తకు రెండో భార్య ఉందని అంగీకరించారు. తెలంగాణలో బహు భార్యాత్వాన్ని ఆచరిస్తున్న హిందువుల సంఖ్య ముస్లింల కంటే అధికం. అస్సాంలో ముస్లింలే ఈ విషయంలో అధిక్యతలో ఉన్నారు. బహు భార్యాత్వాన్ని నిషేధించి తీరాలనీ, ఎటువంటి మినహాయింపులూ లేకుండా అన్ని మతాలవారికీ వర్తింపచేయాలని అంటే వచ్చే ప్రమాదం అధికమని 21వ లా కమిషన్ వివరించింది. 'ప్రాథమిక హక్కులకు కుటుంబ చట్టాలకు మధ్య సంఘర్షణ తొలగించకుండా ఉమ్మడి పౌరస్మృతి చట్టం సాధించడం ఈ దశలో సాధ్యం కాదు, వాంఛనీయం కాదు' అని వివరించింది. అందుకు ఎన్నో చట్టాలలో పార్లమెంట్ ద్వారా సవరణలు చేయడం అవసరం. కుటుంబ శాసనాలలో మతాలకు సంబంధించిన నియమాలలో అయోమయాలు చాలా ఉంటాయి. వాటికి స్పష్టత సాధించడం ద్వారా చట్టాలను మార్చుకోవచ్చు. వివాహాన్ని నిర్బంధంగా రిజిస్టర్ చేయడం ఒక తగాదా. నిర్బంధ వివాహ రిజిస్ట్రేషన్ బిల్లు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉంది. వివాహానికి సమ్మతించే వయసు అందరికీ ఒకటే ఉండాలంటే ఏది? ఏ విధంగా నిర్ణయిస్తారు? 1875 నుంచి ఇండియన్ మెజార్టీ వయసు 18 సంవత్సరాలుగా అమలులో ఉంది. అయితే మహిళ పెళ్లి వయసు 21. అసలు తొలుత ఈ రెండింటి మధ్య వైరుధ్యాన్ని మార్చే శక్తి ఎవరికి ఉంది? మన సంప్రదాయాల ప్రకారం యువకుల వయసు ఎక్కువ ఉండాలని, అమ్మాయి వయసు తక్కువ ఉండాలని నిర్ణయించే పెద్దలను ఎవరు మార్చాలి? పెళ్లి సులభమే కాని, విడాకుల సమస్యను పోలీసు స్టేషన్లు, కోర్టులు తేల్చడం అంత సులువు కాదు. భార్యాభర్తలలో ఇద్దరూ సంపాదనపరులే అయితే వారి ఆస్తి తగాదా ఏ విధంగా పరిష్కరించాలి? వారి సంతానం విషయంలో పరిష్కారం మరింత సంక్లిష్టం. విడాకుల కారణాల్లో లెప్రసీ వంటి జబ్బులను తొలగించాలని ఒక సిఫార్సు ఇచ్చారు. అదేకాదు, చాలా జబ్బుల విషయంలో ఆలోచనలు చేయాలి. రోగాలు చికిత్సలు లేని వారికి విడాకులు అవసరమవుతాయి. హిందూ వివాహ చట్టంలో %=వర్ఊబ్ఆశీఅ శీట జశీఅ-యబస్త్రుశ్రీ =అస్త్రష్ట్రం% అనే ఒక హక్కు ఉంది. కోర్టువారు, భార్యను లేదా భర్తను కాపురం చేయాల్సిందిగా డిక్రీ ఇవ్వవచ్చు. ఇరువురిలో ఎవరైనా వద్దనుకున్నప్పుడు విడాకులు ఇవ్వడం తప్ప ఇలా బలవంతంగా కాపురం చేయిస్తారా? ఇది సాధ్యమా? ఇటువంటి పనికిరాని చట్టాన్ని తీసిపారేయక దానికి యూసీసీ ఎందుకు? 'స్పెషల్ పెళ్లి చట్టం 1954' కింద వివాహ సంబంధాన్ని వ్యతిరేకించే వారు 30 రోజుల నోటీసు సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వధూవరులను రక్షించడానికి చర్యలు చేపట్టే అవకాశం ఉండాలి. కులాంతర మతాంతర వధూవరులను రక్షించాలి. ఇవన్నీ చాలా ప్రధానమైన అంశాలు. హిందూ చట్టాల కింద కొపార్సనరీ చాలా సంక్లిష్టంగా తయారైంది. దాదాపు సమిష్టి కుటుంబాలు లేకుండా పోయినా వారికి %ఎఖఫీ% సభ్యత్వం ఇస్తూ, పన్ను సంబంధిత ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కనుక వాటిని పూర్తిగా తొలగించాలని లా కమిషన్ సూచించింది. హిందూ అవిభాజ్య కుటుంబపు సంస్థల కింద పన్నులను రద్దు చేయాలని సిఫార్సు చేసారు. వీలునామా ద్వారా సంక్రమించే ఆస్తుల విషయంలో మగ, ఆడవారి మధ్య సమానత్వం ఉండాలని లా కమిషన్ సూచిస్తున్నది. హిందూ చట్టంలో వీలునామాకు సంబంధించి చాలా తేడాలు ఉన్నాయి. ఆడవారి మధ్య, అన్నదమ్ములకీ కొన్ని తేడాలున్నాయి. కీర్తిశేషులైన వారి సంపాదనలో వాటా ఇచ్చే విషయాల్లో ఆస్తి సంక్రమణల నియమాలు భిన్నంగా ఉన్నాయి. ఒక యూసీసీ చట్టం తేవడానికి ఇవన్నీ అడ్డంకులు. ఏ రకంగా వీటిని పరిష్కరిస్తారో వివరించడం లేదు. 1939 ముస్లిం వివాహ రద్దు చట్టంలో సవరణ ద్వారా కొత్తగా అక్రమ సంబంధాలు (అడల్టరీ) అనే నియమాలు చేర్చాలని కమిషన్ అన్నది. నిఖానామా అంటే వివాహ కాంట్రాక్టులో బహుభార్యత్వ నేరాన్ని పరిశీలించవలసిన అవసరం అవుతుంది. ఏ మతం వారికైనా విడాకుల కేసుల్లో కోర్టులు విపరీతమైన జాప్యం చేస్తున్నాయి. క్రైస్తవుల కేసుల్లో విధిగా రెండేళ్ల పాటు వేరుగా ఉండాలనడం దారుణం. ఆడవారు మతం మారితే పార్సీ మతంలో కమ్యూనిటీ నుంచి వెలివేస్తారు. ఆ తరువాత ఆస్తి సంక్రమణ నుంచి ఆస్తి జప్తు చేస్తారు. మతం మార్పిడి కారణం మీద ఇలా మహిళలను వెలి వేయడం, ఇంటిపేరును రద్దు చేయడం హక్కుల సమానత నియమాలకు, రాజ్యాంగ సమానతకు పూర్తి వ్యతిరేకం. మూడునాలుగు మత నియమాలు మార్చగలిగితే యూసీసీ దాదాపు 90 శాతాన్ని రూపొందించడం సాధ్యం. ఘర్షణలకు తావులేకుండా మరో 10 శాతం సంస్కరణలు చేయగలిగితే యూసీసీ సాధ్యమే. కుటుంబ శాసనాల లోని మత సంబంధిత నియమాలలో చాలా అయోమయాలు ఉన్నాయి. వాటికి స్పష్టత సాధించడం ద్వారా చట్టాలను మార్చుకోవచ్చు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు, కుటుంబ చట్టాలకు మధ్య సంఘర్షణ తొలగించినప్పుడే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం సాధ్యమవుతుంది.

# నగ్నంగా నడిచింది మహిళ దేహం కాదు..... అది మన దేశ మానం... అభిమానం

జే ఎస్ ఆర్ కన్నీటి బహిరగ లేఖ

యుగాలు దాటొచ్చిన మనిషిని
మృగాలుగా మార్చింది ఎవ్వడు ?
పాలిచ్చిన అమ్మల రొమ్ములను
బరి తెగించి ఊరేగించిన ఉన్మాదానికి
ఊతమిచ్చింది ఎవ్వడు ?

వేట కుక్కల్ని ఉసి గొల్పింది ఎవ్వడు ?
విద్వేషాన్ని రక్తనాళాలలోకి
ఎక్కించింది ఎవ్వడు?
తల్లుల జననాంగాల మీద తాండవ మాడిన
గాడిద కొడుకులను కని పెంచింది ఎవ్వడు ?

నెత్తురుని మరిగించింది ఎవ్వడు ?
కత్తులను నూరించింది ఎవ్వడు ?
పరమత ఆలయాలను కూల్చింది ఎవ్వడు?
ఉసురు తీసి ఉత్సవం చేసింది ఎవ్వడు ?
మంటలను రాజేసింది ఎవ్వడు ?
గిరిజన పంటలను కాల్చేసిందిఎవ్వడు ?
మదమెక్కి ఆడబిడ్డలపై మానభంగం చేసిన
మతోన్మాద మూకలకు నూకలు
ఇస్తున్నది ఎవ్వడు?
పాకలు వేసి "భక్షణ శిక్షణ"
అందిస్తున్నది ఎవ్వడు ?
ఎవ్వడురా విషాన్ని విరజిమ్ముతున్నది ?
ద్వేషాన్ని దేశంపై వెదజల్లుతున్నది ?
మతాన్ని మంటలకు ఇంధనం చేస్తున్నది
?
పచ్చని గసగసాల పైరు కొండల
మణిపూర్ కన్నుల కుండల నిండా
మరిగే వెచ్చని నీరును నింపుతున్నది ?
వాడు....! వాడెవడంటే....!!
ఛాందస పీఠంపై పీటలు వేసుకొని
మౌఢ్య సిరా చుక్కలను
మౌన కలంలోకి ఒంపుకొని
రణ మరణ శాసనాలు లిఖిస్తున్నాడు.
మన జీవన గమనాలను శాసిస్తున్నాడు.
అయితే..... !
ఇప్పుడు వాడు అనుకుంటున్నట్టు ...!!
మణిపూర్ నడి వీధుల్లో
నగ్నంగా నడిచింది దేహం కాదు
......... "అది దేశం".
పాశవిక అత్యాచారం జరిగింది
మానం మీద కాదు
....... "వాడి మౌనం మీద"

'ఇంత జరుగుతుంటే వ్యవస్థలు ఏం చేస్తున్నాయ్?' అని సిపిఐ ఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్ జై బొరన్నా గా పిలవబడే JSR Netaji Subhas Chandra Bose ప్రధానమంత్రికి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు. మణిపుర్లో మహిళలను నగ్నంగా ఊరేగించడంపై జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజా జె ఎస్ ఆర్ విచారం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ముర్ము, బీజేపీ ప్రభుత్వం, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల సంఘం, మీడియా ఎక్కడికి వెళ్లాయని పోరాకుల ప్రజాతంత్ర ఉద్యమకారుడు జెఎస్ఆర్ ప్రశ్నిస్తున్నారు. తాలిబన్లు మహిళలను టార్చర్ చేస్తే రోజు మొత్తం వార్తలు ఇచ్చే మీడియా.. సొంత దేశంలో ఘటనలు కనిపించట్లేదా అని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు విప్లవకారుడు కామ్రేడ్ జైపూర్ అన్నగారి సుభాష్ చంద్రబోస్ కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు

కేంద్ర రాష్ట్ర పాలకుల. ప్రభుత్వాల మౌనం ఎంత ప్రమాదమో.....మన ప్రజల మౌనం అంతకంటే ప్రమాదం ... నేరం చేసిన వాడు మాత్రమే నేరస్తుడు కాదు.... నేరాన్ని చూసస్తూ సహించిన ప్రతి ఒక్కరు నేరస్తులేనని... బాధితుల బంధువు...భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ సెక్రటరీ

జేఎస్ఆర్ సార్ ఆరోపించారు.

...... బహుజన సామాజిక ఉద్యమకారుడు , ప్రజా నేస్తం కామ్రేడ్ జే ఎస్ ఆర్ కన్నీటి ఆవేదనను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని... భారతీయ జనతా రాజ్యం బిజేఆర్...

ప్రెసిడెంట్ బి .జె .ఆర్ .సర్దార్ పటేల్ పేర్కొన్నారు.

.....మణిపూర్ మారణకాండను , భరతమాతలపై జరిగిన పైశాచిక అత్యాచార దాడులను తీవ్రంగా ఖండించాలని ప్రజాతంత్ర ఉద్యమకారుడు సామాజిక ప్రజాపరివర్తకుడు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్

జే ఎస్ ఆర్ నేతాజీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు... ఉన్మాద రాజకీయాలను , వాటి సైద్ధాంతిక భావజాలాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ జెఎస్ఆర్ నేతాజీ ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రజాసంఘాల నేతలకు అనుక్షణం అణగారిన వర్గాల సంక్షేమం కోరుకునే శాంతికాముకుడు... ప్రతి దినం జనహితమే అభిమతమైన శ్రామిక వర్గ రాజ్యాధికార పోరాట యోధుడు,, రైతు కూలీ బిడ్డ, ప్రజా ఉద్యమాల పెద్దన్న.



**బో... రా... పుత్రుడు... సిపిఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్ జే ఎస్ ఆర్ విజ్ఞప్తి చేశారు**

## కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం



మంచిర్యాల టౌన్, జూలై 25, ప్రజాపాలన: కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పట్టణ అధ్యక్షుడిగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో భాగంగా మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్తపల్లి రమేష్ ను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా, బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలు వివిధ పార్టీలలో ఉన్నత పదవులు అధిరోహించి, ఆ పదవులకే వన్నెతేవాలన్నారు. బిసి సమాజాన్ని అనునిత్యం చైతన్యం చేయాలని బీసీ హక్కుల సాధనకు బీసీ నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒడ్డే రాజమౌళి, బీసీ సంఘం సీనియర్ నాయకులు గజ్జల్లి వెంకన్న, రాసమల్ల కుమార్, శ్రీపతి రాములు, కారుకూరి శ్రీనివాస్ ఆరందులరాజేశం,జంబోజి శ్రీనివాస్, పంపిరి వేణుగోపాల్, నవీన్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



అసిఫాబాద్ జిల్లా జూలై 25 (ప్రజాపాలన,ప్రతినిధి) :జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.9490534721, 9640378197, ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా అత్యవసర సేవల కొరకు ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

## మణిపూర్ అల్లర్ల దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట కేశవ్ రావు**

**ఆదివాసి, ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో రాస్తారోకో**




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, జూలై 24) : మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లకు కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని జిల్లా కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌక్ ఎదుట అంతరాష్ట్ర రహదారిపై ఎస్టి ఎస్సి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట కేశవరావు, సిడం అర్జు మాస్టర్ లు, మాట్లాడుతూ గత రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారం, వారిని వివస్త్రలను చేసి, బహిరంగంగా ఊరేగించడం,అక్కడి ఆదివాసి తెగలపై దాడులు ఆందోళనలు అశాంతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, బహిరంగంగా ఉరితీయాలని, డిమాండ్ చేశారు. వందలాది మంది హత్యకు గురవుతున్న అక్కడి రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండటాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో బాలేష్,నాగేష్,సురేష్,సందీప్, జ్ఞానేశ్వర్, భీమ్రావు, పాల్గొన్నారు.

## కార్మికుల నిరవధిక సమ్మెకు సిఐటియు మద్దతు




శంకరపట్నం జూలై 25 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో గత కొద్దిరోజులుగా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మంగళవారం సిఐటియు కార్మిక సంఘం మద్దతు తెలిపింది. ఈసందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొప్పుల శంకర్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

# మాజీ జెడ్పిటిసి పెద్దోళ్ల పరమయ్య విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య. మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**



చేవెళ్ల జులై 25, (ప్రజాపాలన ):చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన పెద్దొళ్ల పర్మయ్య చేవెళ్ళ మాజీ జెడ్పిటిసిగా ప్రజలకు సేవలు అందించారు. గత ఐదు సంవత్సరాల క్రితం పరమవదించిన పర్మయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సొంత గ్రామం రామన్నగూడలో విగ్రహన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పట్లల్ల సబితా ఇంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంతో స్థానిక నాయకులతో కలిసి పెద్దొళ్ళ పరమయ్య విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వర్గీయ పెద్దోళ్ళ పరమయ్య స్వర్గీయ ఇంద్రారెడ్డికి సన్నిహితులు అన్నారు. వారు జెడ్పిటిసి గా పేదలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంద్రారెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ... ఇంద్రారెడ్డి అక్షర కాగితాన్ని నమ్మిన వ్యక్తి అని ఎమ్మెల్యేగా ఆయన రాసిచ్చిన లెటర్ ప్యాడ్లు నియోజకవర్గంలో దర్శనం ఇస్తాయన్నారు.ఆయన రాసిన కాగితాన్ని నాటి ప్రజలు శాసనంగా భావించేవరన్నారు. అందుకు నిదర్శనం తొల్కట్ట గ్రామానికి చెందిన కామ్రేడ్ కుటుంబంకు 4 ఎకరాల భూమి అన్నారు. ఆ భూమి అమలు కోసం ఇప్పటికీ వారు తమ దగ్గరికి వస్తారన్నారు. ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో పనిచేసిన పరమయ్య గొప్ప వ్యక్తి అన్నారు. పరమయ్యకు ఇలాంటి కుటుంబం ఉండడం గొప్ప విషయం అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం విగ్రహంతో పాటు "పర్మయ్య ట్రస్ట్ "ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు.

పర్మయ్యకు దయాకర్... లాంటి కొడుకులు ఉండడం గర్వకారణం అన్నారు. కన్నవాళ్ళు భారం అనుకుంటున్న ఈ రోజుల్లో వీళ్లను సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే కాలే యాదయ్య

మాజీ జెడ్పిటిసి స్వర్గీయ పెద్దొళ్ల పర్మయ్య స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి అన్నారు. ఆయన చేవెళ్ల ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. పర్మయ్యకు ఇంత మంచి కుటుంబం ఉండడం ఆయన అదృష్టం అన్నారు. తల్లిదండ్రులు భారం అనుకుంటున్నా ఈ రోజుల్లో ఈకార్యానికి శ్రీకారం చుట్టిన ఆయన కొడుకు దయాకర్ నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. ఆయన పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ఆర్థిక సామాజికంగా సేవ చేసేందుకు ముందుకు రావడం యావత్తు సమాజం గర్వించదగ్గ విషయం అన్నారు.

పర్మయ్య కొడుకు దయాకర్

తండ్రి జ్ఞాపకార్థంగా పెద్దోళ్ల దయాకర్ "పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్" ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ ద్వారా గ్రామంలో ఆడపడుచుల పెళ్లి కానుకగా 25 వేలు, గ్రామస్తులు పరమవదిస్తే అంత్యక్రియలకు 10 వేలు అందిస్తామన్నారు. గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంక్స్ తండ్రి జ్ఞాపకార్థంగా ఇస్తున్నామన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి,ఎంపిపి విజయలక్ష్మి వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దొళ్ల ప్రభాకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రంగారెడ్డి, వైస్ ఎంపీపీ మంగళ్ బాలరాజ్, వైస్ చైర్మన్ నర్సింలు, ఉప సర్పంచ్ సుదర్శన్, సులోచన అంజయ్య, రామచంద్రయ్య,మహేందర్,కాంగ్రెస్ నాయకులు పడాల వెంకటస్వామి సీనియర్ నాయకులు సున్నపు వసంతం చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లు, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "మెరైన్ ఫిష్ ఫుడ్" దుర్భరమైన వాసన



చేవెళ్ల జూలై 24, ( ప్రజా పాలన): చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో "మెరైన్ ఫీడ్స్ అండ్ ఫిష్ ఫుడ్ కంపెనీ" వెదజల్లే దుర్గంధంతో అంతారం గ్రామ ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ కంపెనీ విదచలేదు దుర్గంధం వల్ల గ్రామస్తులు పళ్ళు మార్లు కంపెనీ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. పలుమార్లు కంపెనీని ముగించి గ్రామస్తులకు సర్ది చెప్పారు. ఈ సమస్యతో గ్రామస్తులు ఏళ్ల తరబడి సతమతమవుతున్నా శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు. గ్రామస్తులు ఆందోళన చేసినప్పుడు తాత్కాలికంగా కంపెనీని మూసి తర్వాత యధావిధిగా కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గంధం పెరగడంతో గ్రామ సర్పంచ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రాజేంద్రనగర్ చేవెళ్ల ఆర్డిఓ మంగళవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిబంధనలు పాటించకుండా ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన కోళ్ల వ్యర్థాలతో తయారు చేసే ఫిష్ ఫుడ్ కంపెనీ దుర్గంధం గ్రామానికి పెద్ద సమస్యగా మారిందని ఈ కంపెనీని త్వరగా సీజ్ గ్రామస్తుల ప్రాణాలు కాపాడాలి అధికారులకు పిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**ప్రధాన ముఖ్య సంరక్షణ అధికారి లోకేష్ జైస్వాల్**



మంచిర్యాల బ్యూరో, జూలై 25, ప్రజాపాలన : జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రధాన ముఖ్య సంరక్షణ అధికారి, ప్రధాన వన్యప్రాణి సంరక్షకుడు లోకేష్ జైస్వాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారంలో గల కవ్వాల్ టైగర్ రిజర్వ్, మంచిర్యాల సర్కిల్ను సందర్శించి కవ్వాల్ టైగర్ రిజర్వ్ వన్యప్రాణులు, పులుల సంరక్షణ, గ్రామాల తరలింపు అంశాలపై ముఖ్య సంరక్షణ అధికారి / కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు సి.పి. వినోద్కుమార్ తో కలిసి ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారులు, అటవీ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వన్యప్రాణుల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నిషేధిత అటవీ ప్రాంతంలో నివాసం గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, జన్నారం, కాగజ్నగర్, ఆసిఫాబాద్, ఖానాపూర్, ఉట్నూర్ అటవీ మండల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**




ఆసిఫాబాద్ జిల్లా జూలై 25 (ప్రజాపాలన,ప్రతినిధి) : పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ. రాజేశ్వర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సం లు వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఆదివాసి గ్రామాల ప్రజలు, పి. టి. జి. ప్రజలు, మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు అందరూ తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 1300 మంది ఓటర్లు దాటినట్లయితే సమీపంలో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఒకే ఇంటిలోని అర్హత కలిగిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి. టి. లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ సాదిక్ ను పరామర్శించిన కొందుర్గు బిఆర్ఎస్ నాయకులు



కొందుర్గ్ : లారీ ఓనర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ను పరామర్శించిన కొందుర్గు బిఆర్ఎస్ నాయకులు గౌసియా బేగం మృతి సాదిక్ కుటుంబానికి తీరనిలోటని భగవంతుడు సాదిక్ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని నాయకులు దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ జడ్పీటిసీ తనయుఉడు రామకృష్ణ ముత్పూర్ సర్పంచి నరసింహ రెడ్డి ,తంగెళ్లపల్లి సర్పంచి బలరాజ్ వెంకిర్యాల సర్పంచి లింగం గౌడ్ ,పులుసు మామిడి సర్పంచి జంగీర్ ,తంగెళ్లపల్లి డిప్యూటి సర్పంచి నర్సింలు గౌడ్ ముత్పూర్ డిప్యూటి సర్పంచి యాదయ్య గౌడ్ తంగెళ్లపల్లి వార్డ్ మెంబర్లు చెన్నయ్య పల్లె శేఖర్ ,మాజి ఉపసర్పంచ్ కృష్ణయ్య గారు తంగెళ్లపల్లి గ్రామా కమిటీ అద్యక్సుడు దివిటీ శ్రీను , బుట్ట బలరాజ్ గారు పాల్గోన్నారు

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**




ఆసిఫాబాద్ జిల్లా (కాగజ్ నగర్) జులై 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయుడబ్ల్యూజే – ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇచ్చి, సమస్యలు పరిష్కరించాలని సీఎం కేసీఆర్ కు పోస్టు కార్డు పంపించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం ఉండేదని, అనేకసార్లు సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ప్రశంసించారు. కానీ జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇండ్ల స్థలాలు ఇప్పటి ఇవ్వకపోవడం బాధాకర మన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారి ఆందోళనలో భాగంగా మొదటి విడత పోస్టు కార్డుల ద్వారా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు పోస్టు కార్డులు పంపించడం జరుగుతుందని తెలిపారు. సీఎం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, హెల్త్ కార్డు లు సరిగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ జిల్లా నాయకులు ప్రకాష్ గౌడ్, తిరుమల చారి, జర్నలిస్టులు షఫీ ఉల్లా బేగ్ , నౌషద్ , నవేజిష్ హాష్మీ, సతీష్ కుమార్, రతన్, అబ్దుల్ సమీర్, గోపి , అహ్మద్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్లో హింసకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలి




ఇబ్రహింపట్నం జూలై తేది 24 ప్రజాపాలన ప్రతినిధి : ఉభయ పార్టీలు మణిపూర్ ఘటనపై నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కయంజాల్ చౌరస్తా సాగర్ రహదారి పైన సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి, అనంతరం తుర్కయంజాల్ కూడలిలో సభను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, సిపియం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్ లు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసలకు ఆ రాష్ట్ర బిజెపి ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ లే కారణమని అన్నారు. ఒకవైపు గిరిజన తెగల మీద దాడులు జరుగుతూ ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. మణిపూర్ రాష్ట్రం హింస, అల్లర్లు, హత్యలు అత్యాచారాలు, దాడులతో అట్టుడికి పోతుంటే ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం, స్వయంగా ముఖ్యమంత్రి గారితో సహా వాస్తవ పరిస్థితిని బయటికి రానీయకుండా కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. మణిపూర్ ఘటనలు సభ్య సమాజం తలదించుకునేటట్లుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆ రాష్ట్రంలో 355 ఆర్టికల్ ను ప్రయోగించిన హింసను అదుపు చేయకపోవడం చూస్తూ ఉంటే కేంద్రమే హింసను ప్రోత్సహిస్తున్నట్టుగా అనిపిస్తుందని అన్నారు. కేవలం 32 లక్షలు జనాభా గల మణిపూర్ రాష్ట్రంలో హింసను అదుపు చేయలేని బిజెపి ప్రభుత్వం ఇంత పెద్ద జనాభా గల దేశంలో ఏదైనా హింస జరుగుతే నియంత్రయించలేని అసమర్థత బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. వెంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్, దేశ ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగింపు చేస్తూ ఉంటే 76 సంవత్సరాల స్వతంత్ర భారతం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని అన్నారు. దేశంలో భరతమాతకు రక్షణ కల్పించలేని బిజెపి ప్రభుత్వానికి దేశాన్ని పరిపాలించే అర్హత లేదని అన్నారు. మణిపూర్ హింస మీద మోడీ మౌనం పాటించడం చూస్తుంటే హింసను ప్రేరేపిస్తున్నట్టుగా ఉందని అన్నారు. ఈ హింసాత్మక ఘటనలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు జె.ఆశీర్వాదం, యం.సత్యనారాయణ, ఎన్ యాదగిరి, పి.జంగయ్య, మాధవరెడ్డి, కృష్ణ, డి.శివ ప్రసాద్, లక్ పతి, గువ్వల రాజు, భాస్కర్, పల్లపు శివకుమార్, గోవర్ధన్, కృష్ణ ఆనంద్, పి.శ్రీను సీఐటీయూ నాయకులు మస్కు.నంజీవ, ధర్మారెడ్డి, బీరప్ప, మహిళా సంఘం నాయకురాలు మస్కు జ్యోతి, కమలి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బీరవెల్లి గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకున్న మండల, పోలీస్ శాఖ అధికారులు**






బోనకల్ జూలై 25 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామ పంచాయితీ నందు గల రోడ్డుపై లేవల్ కాజ్ వే వద్ద వరద నీరు పోర్లి ప్రవహిస్తున్నది. వాగు ఉదృతంగా ప్రవహిస్తున్నందున చిన్న బీరవెల్లి వాగునకు రాకపోకలు నిలిపివేయడం జరిగింది. గ్రామం లోని మత్స కారులు చేపలు పట్టుటకు వెళుతుండగా సమాచార నిమిత్తం మండల పరిషత్ అధికారులు అక్కడికి చేరుకొని మత్స్యకారులతో మాట్లాడి ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా మంచిది కాదని వారికి తెలియజేశారు. అయినా వారు వినకపోవడంతో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, గ్రామ సర్పంచ్ పేరబత్తిని శాంతయ్య , పంచాయితీ కార్యదర్శి వారికి ఎంత చెప్పినప్పటికి వారు వినకుండ చేపలకొరకు వెళుతుండగా ఇట్టి విషయమై ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ అక్కడే వుండి రహదారులు బందు చేసినప్పటికీ మత్స్యకారులు కాలి నడక ద్వారా అధికారుల మాటలు వినకుండా చేపల వేటకు వెళ్తున్నారు. వారు వినకపోవడంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకొని మత్స కారులను బయటకు పంపడం జరిగింది. నీటి ప్రవాహ ఉధృతి తగ్గేవరకు అక్కడే ఉండి మండల పరిషత్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు మత్స్యకారులను వెళ్లనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అధికారులు చెప్పిన వినకుండా మత్స్యకారులు వేటకు వెళ్లినచో వారిపై తగు చర్యలు తీసుకొనబడునని మండల పరిషత్, పోలీస్ శాఖ అధికారులు వారికి తెలియజేశారు.

## ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



ఎర్రుపాలెం 25 (ప్రజాపాలన ప్రతినిధి): పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు గత 20 రోజులుగా వారి న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు దివ్వల వీరయ్య సిఐటి అధ్యక్షుడు సంజీరావు వారికి సంఘీభావం తెలుపుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం వలన మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరావుకు పంచాయతీ కార్మికుల తో కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్మికులు ఉద్దేశించి దివ్వల వీరయ్య మాట్లాడుతూ ప్రతి పనికి పంచాయతీ కార్మికులను వాడుకోవడం అన్యాయమని కార్మికుల శ్రమను దోచుకోవటం రాజ్యాంగ విరోధమని హెచ్చరించారు . అదేవిధంగా గౌరవ వేతనం అందించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మండల అధ్యక్షులు గంతాల నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు పెద్దమల్ల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి కలపాల రవి, కోశాధికారి గోపాలరావు, ఉపకోశాధికారి సూరి, నరేష్, వెంకట నరసింహారావు, కృష్ణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బీసీ సోదరులందరికీ ఆర్థిక సహాయం అందించాలిలని డిఆర్ఓ కి వినతిపత్రం



మధిర జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి అర్హులైన బీసీ సోదరులందరికీ ఆర్థిక సాయం చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది అవకతవకలు జరిగి అర్హులకు అన్యాయం చేయెుద్దని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేశారు పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో డిఆర్ఓ ని కలిసి బి.సి. సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అర్హులందరికీ ఇవ్వాలని మేమరాండమ్ ఇవ్వడం జరిగింది.బి.సి. కులాలో, కులవృత్తులు చేసుకొనే కొన్ని కులాల వారికి, మాత్రమే బి.సి. సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామని అర్హులైన వారిని దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే మన పార్లమెంటు పరిధిలో అనేకమంది బిసి సోదరులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అధికారులు విచారణలో అధికారపార్టీ నాయకుల జోక్యంతో అవకతవకలు జరిగి, అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని, కొన్ని మండలాల నుండి టీడీపి నాయకుల దృష్టికి తీసుకువచ్చారని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులైన బిసి సోదరులకు సహాయం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్, అరెం రామయ్య, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, నాగార్జునపు శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చుండూరు రాజరాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, పృద్వి రావుట్ల సత్యనారాయణ, నున్న నవీన్, కృష్ణ ప్రసాద్, కాసాని బ్రహ్మం, గోపి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు



మేడిపల్లి, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ సీఎం చంద్రశేఖర్ రావు, ఆరోగ్యశాఖ మంత్రులు హరీష్ రావు మార్గదర్శకాలతో మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి మహిళ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే రక్త పరీక్ష నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు మొత్తం ఎనిమిది వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఆరోగ్య సమస్యలకు ప్రత్యేకంగా ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా పేరుతో జిల్లాలోని 30 ప్రాథమిక, పట్టణ కేంద్రాలు, బస్తి దవాఖానలో మహిళా వైద్యాధికారిణి ద్వారా మహిళలకు వైద్య సేవలు అందిస్తున్నామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమ నిర్వహణ మహిళలకు చేసిన ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తనిఖీ చేసారు. అప్పటివరకు మొత్తం అవుట్ పేషెంట్లు సంఖ్య 62, మొత్తం రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నోస్టిక్స్కు పంపినవి సంఖ్య 49. ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణంగా మహిళలు ఎదుర్కొనే ఎనిమిది రుగ్మతలకు సంబంధించి స్క్రీనింగ్, పరీక్షలు, చికిత్స , ప్రస్తుతం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ప్రాథమిక పరీక్షలైన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, బరువు పెరగడం, తగ్గడం, రుతుస్రావ సమస్యలు, ఎనీమియా, పీసీవోడీ తదితర పరీక్షలు చేస్తున్నారని, ఇవేగాకుండా అవసరం మేరకు మైక్రో న్యూట్రియెంట్ డెఫిషియెన్సీ, వెయిట్ మేనేజ్మెంట్, సెక్సువల్ ట్రాన్స్మిటెడ్ మేనేజ్మెంట్, ఇన్ఫెర్టిలిటీ మేనేజ్మెంట్, మెనోపాజ్ మేనేజ్మెంట్, థైరాయిడ్, విటమిన్ డీ-3, బీ-12 తదితర వాటిని ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా స్క్రీనింగ్ చేయనున్నారని, జిల్లాలోని ప్రతి మహిళా ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను తనిఖ చేశారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా.. కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు పాలాభిషేకం



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా వ్యాప్తంగా సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి చిత్ర పటాలకు మంగళవారం విఆర్ఏలు పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు సంతోషం వ్యక్త పరిచారు. పెబ్బేరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డిల చిత్రపటానికి వీఆర్ఏలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు విద్యార్హతలను బట్టి నచ్చిన శాఖల్లో ఉద్యోగం చేసే విధంగా వెసులుబాటు కల్పించడం ఆనందంగా ఉందని వీఆర్ఏలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎడతెరిపిలేని వర్షం, జలమయమైన రోడ్లు

**ఇంకా ఎప్పుడు ఆగుతుంది వర్షం అని ఎదురుచూస్తున్న సామాన్య ప్రజలు**



బోనకల్, జులై 25 ప్రజాపాలన ప్రతినిధి :మండలంలో గత వారం రోజులుగా జోరుగా వానలు కురుస్తున్నాయి. చాలా రోజుల తర్వాత వర్షం దంచి కొట్టింది. అర్ధరాత్రి దాటిన వర్షం ఆగలేదు. అధిక వర్షానికి రోడ్లమీద నీరు నిలిచింది. దీంతో రహదారులు, గుంతల మయంగా ఉన్న ఖాళీ స్థలాల్లో వరద నీరు పోటెత్తింది. ఎడతెరిపి లేని వర్షం కురవడంతో మండలంలో చెరువులు, వాగులు నిండి పొంగిపొర్లుతున్నాయి. బోనకల్ మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ పక్కన ఆర్ అండ్ బి రోడ్డు పొలాలలో నుండి వస్తున్న నీరు రోడ్డుమీదకు చేరి రోడ్డు జలమయంగా మారింది. వర్షానికి తోడు ఈదురు గాలులు విస్తుండడంతో మండలంలో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. మండలంలో సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా మంగళవారం సాయంత్రం వరకు కుండపోత వర్షం కురవడంతో రోడ్ల మీదకు వరద నీరు చేరి రోడ్లు వరద నీటితో దర్శనం ఇచ్చాయి. సోమవారం సాయంత్రం నుంచి ఏక దాటిగా వర్షం కురవడంతో ప్రజల పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యారు. మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ పక్కన ఆర్ అండ్ బి రోడ్డు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ప్రధాన రహదారి జలమయమైంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంకా ఎన్ని రోజులు ఈ వర్షాలు కురుస్తాయోనని ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సామాన్య ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర భృతి (ఐ ఆర్ ) ని వెంటనే ప్రకటించాలి




ఇబ్రహింపట్నం జూలై తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రెండవ పిఆర్సి కమిటీని నియమించి మొదటి పి ఆర్ సి లో జరిగిన అన్యాయాన్ని పునరావృతం కాకుండా వెంటనే మధ్యంతర వృత్తిని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిఆర్టియుటిఎస్ రంగా రెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి పత్రికా సంపాదకవర్గ సభ్యులు కృష్ణారెడ్డి . ఇబ్రహీంపట్నం మండల లో మండల అధ్యక్షులు వరకాల పరమేష్ అధ్వర్యంలో ఆదిభట్ల ఉన్నత,ప్రాథమిక పాఠశాల లో పి ఆర్ టి ఎస్ 2023 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ మరియు 2003 డిఎస్ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి ఆగస్టు 15లోగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదేవిధంగా సిపిఎస్ ను పూర్తిగా రద్దు కోసము రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో కార్యాచరణ చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సరెండర్ బిల్లులు మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు పిఆర్సి బిల్లులు ఈనెల 30లోగా చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం ధర్నా ద్వారా నిరసన తెలియజేస్తామని ప్రభుత్వానికి ధర్నా నోటీస్ ఇవ్వడంతోరాష్ట్రంలో లక్షలోపు ఉన్న బిల్లులు చెల్లింపు కొనసాగుతుందని తెలిపారు . రంగారెడ్డి జిల్లాలో నిరంతరం మండల శాఖలు, జిల్లా శాఖ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సేవచేస్తున్నారని కావున జిల్లాలోని ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సంఘ సభ్యత్వాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల జిల్లా బాధ్యులు రాంమోహన్, అశోక్,జంగయ్య, బుచ్చయ్య,విజయలక్ష్మి, బబ్లీ,ఇందిర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి 16వ రోజు పాదయాత్ర





వేడివల్లి, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరుగా హుషారుగా కొనసాగుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర. 16వ రోజు రామంతపూర్ డివిజన్లోని రామంతపూర్ డి మార్ట్, శేఖర్ బస్తి , ఇంద్రనగర్ జెండా, సత్యనారాయణ స్వామి దేవాలయం, భరత్ నగర్, రాజేంద్రనగర్, నేతాజీ నగర్, బస్తీలలో ప్రజా ఆదరణతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, లేతాకుల రఘుపతి రెడ్డి, వనంపల్లి గోపాల్ రెడ్డి, గరికె సుధాకర్, డివిజన్ అధ్యక్షులు ఎండి ముస్తాక్ స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు స్థానిక బస్తీ,కాలనీల వాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకి పరిమితమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రుణమాఫీ ఊసే ఎరుగని ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్ :తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల, విద్యార్థుల బలిదానాలను చూస్తూ ఉండలేక సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్నిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాస్త తాగుబోతు, దుర్మార్గుల చేతిలో అల్లాడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. మంగళవారం షాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గద్దెనేక్కిన పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు మంత్రులు, శాసనసభ్యుల కుటుంబ పాలన పై ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి ధరణి ఫోర్టల్ ను తీసుకువచ్చి అమాయక రైతులను దౌర్భాగ్యులుగా మార్చాడన్నారు. పాలకులు భూ దందాలు చేస్తూ ప్రజలను కాల్చుకు తింటున్నారనీ, ఇదేమని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులతో బెదిరిస్తున్నారనీ ఆయన విమర్శించారు. భారత్ జూడో యాత్రతో రాహుల్ గాంధీ ప్రజా సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకున్నారని అన్నారు. ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆయన అన్నారు. షాబాద్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిలాఫలకానికి పరిమితమైందన్నారు. ఏండ్లు గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసి లేదన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, కేజీ టు పీజీ, దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అధికారంలోనికి వచ్చిన వెంటనే అమలు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలను మోసం చేస్తూ మళ్ళీ అధికారంలోకి రావడానికి బి ఆర్ ఎస్ పార్టీ ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసినా వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఏడాదికి 15 వేల రైతుబంధు, తెల్ల రేషన్ కార్డులు, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సొంతింటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ తో 5 లక్షల రూపాయల ఉచిత వైద్యం తో పాటు ప్రస్తుతం 2000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వనుందన్నారు. అదేవిధంగా మహిళల కోసం ప్రియాంక గాంధీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించనుందన్నారు. ఇందులో భాగంగా ఇంటర్ చదువుతున్న బాలికల కోసం స్కూటీ వాహనాన్ని, ఏకకాలంలో రెండు లక్షల ఉద్యోగాల కల్పన చేయనుందన్నారు. రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ మాజీ సర్పంచ్, ఆర్ శేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, హైతాబాద్ ఉప సర్పంచ్ టేకుల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జహంగీర్, చర్ల సత్తయ్య, ఎండి బురాన్, దశరథ్, ఎండి మోబిన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బురదగా మారిన రోడ్డుపై వరి నాట్లు వేసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కంచిరావుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బురదగా మారిన రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కంచిరావుపల్లిబిపెబ్బేరు రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యం రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వాహన దారుల ఇబ్బందులను తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరు జైపాల్ రెడ్డి, గంధం బాలచందర్, సోమగౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, వెంకటేష్, గంధం శివ కుమార్, రాజేష్, గంధం సాయిప్రసాద్, ప్రకాష్, బాలకృష్ణ, శేఖర్, విష్ణు, ఆంజనేయులు, లక్ష్మి, చిట్టెమ్మ, నాగేంద్రమ్మ, దేవమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి





మధిర రూరల్ జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి ప్రభుత్వ విద్యారగాన్ని బలోపేతం చేయాలని ఉపాధ్యాయులు పదోన్నతులు బదిలీలు నియమకాలు చేపట్టాలని సిపిఎస్ రద్దు,పండిట్, పి ఈ టి అప్ గ్రేడేషన్, నూతన పి ఆర్ సి కమిషన్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిఈ – కుబేర్ లో పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ టిసి జిఎల్ఐ,మెడికల్ బిల్లులు విడుదల చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు పి ఆర్ టి యు ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యం లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నాయకు లు ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వం ఖాళీలు భర్తీ చేయకపోవడం,కనీసం విద్యావలంటీర్లను కూడా భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన కుంటుపడుతుండటం తో పేద విద్యార్థులకునష్టంవాటిల్లుతుందని,తక్షణమే ఉపాధ్యాయ పదోన్నతులు ,నియామకాల ద్వారా ఖాళీ పోస్టులు ను భర్తీ చేయాలని ,ఉపాధ్యాయ బదిలీలపై కోర్ట్ స్టే ఎత్తి వేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు డిమాండ్ చేశారు ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యం లో ఈ రోజు 2023 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారులి.సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు పాల్గొని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నుద్దేశించి ప్రసంగించారు.మండలం లో ఈ రోజు తెల్లపాలెం,జమలాపురం,వెంకటాపురం,బనిగండ్లపాడు,మామునూరు,భీమవరం తదితర పాఠశాలలను సందర్శించి సంఘ సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు లిమండల అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు ఎస్ రెడ్డి, పి .బాలకృష్ణ తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం లో రాష్ట్ర బాధ్యులు డివెంకటేశ్వరరావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు .బ్రహ్మారెడ్డి,జిల్లా బాధ్యులు నాగరాజు,శ్రీను,.లిం గయ్య,.ఫిలిప్ ,నాయకులు జీవరత్నం,.చిన్నప్ప,అప్పలరాజు,.వీరయ్య చౌదరి,బాబురావు, .నాగమల్లేశ్వరరావు .రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుంచం కృష్ణారావు



మధిర జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సులు నిర్వహించడం గురించి . మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఆఫీసు, ఐసిడిఎస్ ఆఫీసును మదిర మున్సిపాలిటీ ఆఫీసును సందర్శించి అధికారులను కలిసి మధిర మున్సిపాలిటీ నందు కమిషనర్ ఏ. రమాదేవి గారి చేతుల మీదుగా కుంచం కృష్ణారావు గారికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐడి కార్డ్ అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, ఫౌండర్ బొడ్డపాటి దాసు . రాష్ట్ర కోఆర్డినేటర్ నీస్సి హరిణి , జిల్లా అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి జిల్లా అడ్వైసర్ ఎం. యశోద, మధిర డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వర్లు కెవిఆర్ తదితరులు పాల్గొన్నారు మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల, సమాచార హక్కుల, చట్టాలపై అవగాహన కల్పిస్తూ, సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారిని మున్సిపల్ కమిషనర్ అభినందించారు.

# అర్హులైన వారందరికీ లక్ష సహాయం

### పథకం ప్రవేశ పెట్టాలి టి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహింపట్నం జూలై తేది 25 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం తెలంగాణ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయం సమేపిస్తున్న వేళా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన అమిలు అమలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఆకర్షించేందుకు రోజుకో పథకం పెట్టటం పనిగా పెట్టు కున్నాడు బిసి లకు లక్ష రూపాయల సహాయం అంటు రాష్ట్రంలో ఉన్న మెజార్టీ బిసి కులాలు అయిన ముదిరాజ్ గౌడ కులాలను ఇంకా మరిన్ని కులాలను లక్ష సహాయానికి పక్కన పెట్టాడు బిసి కులాలకు పూర్తి స్థాయిలో సహాయం చేయ కుండానే మైనార్టీ వర్గాలకు లక్ష సహాయం అని మళ్ళీ కొత్త పథకం ప్రవేశ పెట్టారు ఈ పథకాలు ప్రవేశక పెట్టక ముందు దళిత బందు పథకం ప్రవేశ పెట్టి కొద్దీ మంది లబ్ది దారులకే అమలు చేశారు ఏ పథకం కూడా పూర్తి స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటం లేదు ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం అన్ని చేస్తున్నాం అని మీడియాలో గొప్పలు చెప్పు కుంటున్నాడు ప్రజలను వర్గాలుగా విభజింజి అమిలు ఇవ్వటం గొప్ప కాదు ప్రతి ఒక్కవర్గం కులం మతం భేదం అనకుండా నీకు ఓట్లు వేసి ముఖ్యమంత్రి ని చేసి గద్దె మిద కూర్చో పెట్టింది అన్నివర్గాల ప్రజలే కానీ ఈ రోజు బిసి కులా లకు లక్ష సహాయం మైనార్టీ లకు లక్ష సహాయం దళితులకు దళిత బందు పథకం పది లక్షల సహాయం అంటూ పథకాలు అమలు చేస్తూన్నముఖ్యమంత్రి అన్ని వర్గాలని సమానంగా చూడాలి బిసి బందు పథకం పెట్టాలి.ఎస్టీ బందు పెట్టాలి మైనార్టీ బందు పెట్టాలి ఓసి వర్గంలో కూడాచాలా మంది పేద వాళ్ళు ఉన్నారు ఓసి బందు కూడా పెట్టాలి.ఇంక అమలు చేయాలి అంటే కులానికి ఒక బందు అమలు చేయాలి అని ప్రజల నుండి డిమాండ్లు వస్తాయి ఒక్కవర్గానికి పథకాలు అమలు చేసి మరో వర్గానికి పథకాలు దూరం చేయ వద్దుఅన్నివర్గాల ప్రజలు ఓట్లు వేశారు అన్ని వర్గాల ప్రజలకు.సామాన్యాయం చేయాలి అందుకే అందరి బందు పథకం ప్రవేశ పెట్టాలి అర్హులైన వారందరికీ వర్గం భేదం కులం మతం తేడా లేకుండా లక్ష సహాయం పథకం అమలు చేయాలి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం.

## మణిపూర్ ఘటన నిందితులను వెంటనే శిక్షించాలి

### ప్రధానమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటులి

### ఇబ్రహీంపట్నం టౌన్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ




ఇబ్రహింపట్నం జూలై తేది 24 ప్రజాపాలన ప్రతినిధి :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మణిపూర్ నిందితులను శిక్షించాలని శ్రీశైలం రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం అధ్యక్ష కార్యదర్శులు తరంగ్ శ్రీకాంత్ మాట్లాడుతూ మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలి అని అన్నారు. మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దిగ్భ్రాంతి కలిగిస్తుందనిఅన్నారు. మణిపూర్లో మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఆ రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న అరచకాలను అక్కడి బీజేపీ ప్రభుత్వం అడ్డుకోలేకపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్లో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, శాంతిని నెలకొల్పాలని కోరారు. గత మూడు రోజులుగా పార్లమెంట్లో ప్రతిపక్షాలు గొంతెత్తి అరుస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వంలో గోవులకు ఉన్నంత రక్షణ మహిళలకు లేదు అని అన్నారు ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి మణిపూపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని అన్నారు మణిపూర్ ముఖ్యమంత్రిని ఈ ఘటన పై స్పందించమని అడగగా ఇలాంటి ఘటనలో 100 జరిగాయని చెప్పిన ముఖ్యమంత్రి అక్కడ ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు తనకు ముఖ్యమంత్రి హెూదాకు అర్హత లేదని అన్నారు వెంటనే ఆ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దేశాన్ని రక్షించే సైనికుడి కుటుంబాని రక్షణ లేదు ఇలాంటి దుర్మార్గమైన పాలన భారతదేశంలో కొనసాగుతుందని అన్నారు దేశాన్ని కంటికి రెప్పలాగా కాపాడే సైనికుడు కుటుంబానికి రక్షణ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దతిగాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు విప్లవ్ కుమార్ సుమంత్ , మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్ మధు మనోహర్ సందీప్ శ్రీనాథ్ సోయబ్ 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిసెట్ స్పాట్ కౌన్సిలింగ్

ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 27న సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఏ కే శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నిర్వహించే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. సీటు కేటాయించిన వెంటనే ఫీజు రూ. 6,180 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థులు పదో తరగతి మెమో, పాలీసెట్ 2023 ర్యాంక్ ధ్రువపత్రాలతో పాటు(అర్హత సాధించిన వారు), ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు–3, పదో తరగతి టిసి, బోనాఫైడ్ కండక్ట్ సర్టిఫికెట్ తీసుకురావాలని పేర్కొన్నారు.

## మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



ఇబ్రహింపట్నం జూలై తేది 24ప్రజాపాలన ప్రతినిధి: మణిపూర్ లో మతోన్మాదులు చేస్తున్న దాడులను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇబ్రహీంపట్నం మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోని ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ హాజరై మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు ఆర్ఎస్ఎస్ బిజెపి అరాచకాలు దేశంలో పెరిగిపోయాయని మైనార్టీలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని అన్నారు మణిపూర్లో జరిగిన ఘోరమైన ఘటనలు ప్రపంచ దేశాల ముందు భారతదేశాన్ని తలదించుకునేలా చేశాయని విమర్శించారు దీనికి ప్రధాని నరేంద్ర మోడీ పెదవి విప్పకపోవడం నరేంద్ర మోడీ కనుసన్నల్లో ఇలాంటి దాడులు జరుగుతున్నాయని అన్నారు దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అస్త్రాలలో ప్రజలపై అనేక దాడులు జరిపిస్తుందని అన్నారు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బయోడెన్సింగ్ నేతృత్వంలో మైనార్టీలపై ఘోరమైన సంఘటన జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జంగిలి కృష్ణ హాజరై మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నదా లేదా అని అనుమానం కలుగుతుందని అన్నారు ప్రజాస్వామ్య దేశంలో ప్రజలను ఇంత ఘోరంగా దాడులు చేయడం క్రైస్తవులు మైనార్టీలపై విపరీతమైన దాడులు చేసి చంపడం ఇండ్లను దగ్ధం చేయడం మహిళలని వ్యవస్థలను చేసి అవమానించడం అత్యాచారాలు చేయడం భారతదేశంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా ఘోరమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ. సిపిఐ నాయకులు లక్ష్మయ్య. విజయ్ కుమార్. ములుగు నరసింహ. బండ నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

## తొండల గోపవరంలో ఉచిత వైద్య శిబిరం



మధిర రూరల్ జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో తొండల గోపవరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పిహెచ్సి వైద్యులు డా.పృథ్వి ఆధ్వర్యంలో ఖమ్మంపాడు సబ్ సెంటర్ పరధిలో తొండలగోపవరం రైతు వేదిక నందు ఉచిత వైద్య శిభిరం నిర్వహించి చిరువ్యాదులకు చికిత్స చేసినారు. గ్రామంలో దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారికి షుగర్ బిపి టాబ్లెట్ లు మరియు జిల్లా ప్రధానహాస్పటల్ లోస్కానింగ్ లు కార్డియాక్ ఇబ్బందులు ఉన్నవారిని వెళ్ళాలి అని సూచనలు సలహాలు ఇచ్చారు. వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయి కనుక ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని పరిసరాల పారిశుద్యం పాటించాలి అని వివరించినారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పింగళి శిరీష రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు తొండల గోపవరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది లంకా కొండయ్య ఎఎన్ఎమ్ భారతి ఆశ విజయమ్మ గ్రామ రైతు సోదరులు ఐకేపీ అంగన్వాడీ రేణుక జిపి సిబ్బంది పాల్గొన్నారు.



# హాస్టల్ పిల్లలు కోరుకుంటే.. మరో కాంతార!

ఒకప్పుడు సౌత్ సినిమా అంటే తెలుగు.. తమిళ సినిమాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. బూతు సినిమాల ఇండస్ట్రీగా మలయాళ సినిమా ఇండస్ట్రీకి పేరు ఉండేది. కన్నడ సినిమా ఇండస్ట్రీ పరిధి మాత్రం చాలా చాలా తక్కువగా ఉండేది. అలాంటి కన్నడ సినిమా ఇండస్ట్రీ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయి సినిమాలను అందిస్తూ.. ప్రతిభావంతులైన నటీ నటులను సాంకేతిక నిపుణులను అందిస్తున్న విషయం తెల్సిందే. కన్నడ సినిమా స్థాయి కేజీఎఫ్ తో బయటకు వచ్చింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ 2 తో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించడంతో పాన్ ఇండియా ప్రేక్షకులు.. ఫిల్మ్ మేకర్స్ కన్నడ సినిమాల వైపు చూడటం మొదలైంది. కేజీఎఫ్ తో పాటు కాంతార.. కిరిక్ పార్టీ... చార్లీ 777 వంటి చిత్రాలు కూడా కన్నడ సినిమా స్థాయిని మరింత పెంచాయి అనడంలో సందేహం



లేదు. ఇప్పుడు కన్నడ పరిశ్రమ వైపు అందరు చూసే విధంగా 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే' సినిమా చేస్తోంది. లో బడ్జెట్ మూవీగా రూపొందిన ఈ సినిమా కంటెంట్ నచ్చి ప్రముఖ స్టార్ రక్షిత్ శెట్టి సమర్పించేందుకు ముందుకు వచ్చాడు.. అంతే కాకుండా కొన్ని నిమిషాల పాటు సినిమాలో కనిపించాడు. మొన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే సినిమా కు కన్నడ నాట పాజిటివ్ టాక్ దక్కింది. మొదటి రోజు తో పోల్చితే రెండవ రోజు కలెక్షన్స్ ఎక్కువగా నమోదు అయ్యాయి. అలా రోజు రోజు వసూళ్లు పెరుగుతూనే ఉన్నాయి. యూత్ ను బాగా కట్టి పడేస్తున్న కంటెంట్ ఉన్న ఈ సినిమా భారీ వసూళ్ల దిశగా అడుగులు వేస్తోంది. మావా ముఖానికి అండర్‌వేర్ వేసుకున్నావ్? హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే అంటే తెలుగు లో హాస్టల్ పిల్లలు కోరుకుంటే అని అర్థం. నితిన్ కృష్ణమూర్తి అనే వ్యక్తి దర్శకుడిగా పరిచయం అయ్యాడు. హాస్టల్ లో ఉండే కుర్రాళ్ల మధ్య సాగే క్రైమ్ కామెడీ కథ ఇది. హాస్టల్ లోని ఒక రూమ్ లో అయిదుగురు ఉంటారు. వారిలో ఒకడికి షార్ట్ ఫిల్మ్ తీయాలని కోరిక. కానీ పరీక్షలు ఉండటం వల్ల మిగిలిన వారు అందుకు అంగీకరించరు. ఆ సమయంలోనే హాస్టల్ వార్డెన్ చనిపోతాడు. తన చావుకు ఆ అయిదుగురు కారణం అంటూ సూసైడ్ నోట్ రాస్తాడు. దాంతో షాక్ అయిన ఆ అయిదుగురు ఏం చేస్తారు.. అసలు ఆ వార్డెన్ ఎందుకు చనిపోయాడు... వీళ్లు కారణం అంటూ సూసైడ్ నోట్ ఎందుకు ఉంది అనేది స్క్రీన్ ప్లే ను చాలా సరదాగా నడిపించారు. ఉర్ఫీ కథ.. స్క్రీన్ ప్లే యూనివర్సల్ సబ్జెక్ట్. ఏ భాషలో అయినా కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక త్వరలోనే ఈ సినిమా అన్ని భాషల్లో కూడా వచ్చే అవకాశాలు కనిపిస్తుంది. కాంతార మాదిరిగా ఈ సినిమా డబ్బింగ్ అయ్యి అన్ని భాషల్లో వినోదాన్ని పంచుతుందా లేదంటే రీమేక్ అవ్వబోతుందా అనేది చూడాలి. మొత్తానికి కన్నడ సినిమా పరిశ్రమలో మరో కాంతార అంటూ ఈ సినిమా గురించి పాన్ ఇండియా రేంజ్ లో ప్రచారం జరుగుతోంది.

# పవర్ స్టార్ బ్లాక్ బస్టర్ మూవీ కి పాతికేళ్ళు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తొలిసారిగా ఏ. కరుణాకరన్ దర్శకుడిగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన మూవీ తొలిప్రేమ. కీర్తి రెడ్డి హీరోయిన్ గా నటించిన ఈ మూవీకి దేవా సంగీతం అందించగా ఎస్ ఎస్ సి ఆర్ట్స్ బ్యానర్ పై జివిజి రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. 1998 జులై 24న రిలీజ్ అయిన యూత్ఫుల్ లవ్ స్టోరీ తొలిప్రేమ అప్పట్లో పెద్ద విజయం అందుకుని యువతలో పవన్ కళ్యాణ్ కి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది.ఆ విధంగా పవర్ఫుల్ బ్లాక్ బస్టర్ కొట్టిన తొలిప్రేమ రిలీజ్ అయి నేటికి సరిగ్గా పాతికేళ్ళు పూర్తి అవడంతో పలువురు పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియా మాధ్యమాల్లో తమ అభిమాన హీరో పవన్ కి అలానే తొలిప్రేమ టీమ్ కి ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియచేస్తున్నారు. నగ్రా వెంకటేశ్వరరావు, నగేష్, సంగీత, వాసుకి, వేణుమాధవ్, ఆలీ తదితరులు ఈ మూవీలో కీలక పాత్రలు పోషించగా వై మహీధర్, చోట కె నాయుడు కెమెరా మ్యాన్స్ గా వ్యవహరించారు.

# ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ ఇప్పుడు కామెడీ స్టార్

దేశంలోనే అత్యున్నత ఐఐటీ గా పేరున్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి డిగ్రీ పొంది నెల నెల లక్షల రూపాయల సంపాదన కలిగిన వ్యక్తి సినిమా ఇండస్ట్రీకి వచ్చాడు అంటే ఆశ్చర్యం కలగక మానదు. సినిమా ఇండస్ట్రీ గురించి ఒకప్పుడు ఒక టాక్ ఉండేది... అదేంటి అంటే చదువు ఎక్కువగా రాని వారు... బాగా డబ్బు ఉన్న వారు మాత్రమే సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేసే వారు. సినిమా ఇండస్ట్రీలో రాణించిన వారిలో తక్కువ చదువుకున్న వారే ఎక్కువ మంది ఉండటం వల్ల చాలా మంది అది వాస్తవం అనుకుంటారు. కానీ చాలా మంది బాగా చదువుకున్న వారు కూడా ఇండస్ట్రీ లో ఉన్నారు. ముఖ్యంగా దర్శకుల్లో బాగా చదువుకున్న విద్యావంతులు ఉన్న విషయం తెల్సిందే. నటీ నటుల్లో కొంత మంది సరిగా చదువుకోని వారు ఉంటే.. కొంత మంది చదువుకున్న వారు ఉంటారు. దేశంలోనే అత్యున్నత ఐఐటీ గా పేరున్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి డిగ్రీ పొంది నెల నెల లక్షల రూపాయల సంపాదన కలిగిన వ్యక్తి సినిమా ఇండస్ట్రీకి వచ్చాడు అంటే ఆశ్చర్యం కలగక మానదు. లక్షల ఉద్యోగం వదిలి హీరోగానో... ఏ డైరెక్టర్ గానే ఎంట్రీ ఇస్తే పర్వాలేదు కానీ ఒక కమెడియన్ గా ఎంట్రీ ఇవ్వడం అందరికీ షాకింగ్ గా ఉంది. ఆ ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ విషయానికి వస్తే బిశ్వ కళ్యాణ్ రాత్. ఇతడు 2012 సంవత్సరంలో ఐఐటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కొన్నాళ్లు భారీ మొత్తంలో సాలరీ తీసుకుంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగంను చేశాడు. కానీ అతడికి కామెడీ పై ఆసక్తితో ఉద్యోగం వదిలేశాడు. కన్నన్ గిల్ ను కలిసిన తర్వాత 2014 లో ఉద్యోగాన్ని వదిలేసి కామెడీ కార్యక్రమాలపై దృష్టి పెట్టాడు. స్టాండప్ కామెడీ చేయడం ద్వారా ట్రెండ్ సెట్ చేశాడు. సినిమాల్లో నటిస్తూ... సిరీస్ ల్లో నటిస్తూ స్టార్ కమెడియన్ గా మారాడు. లక్షల జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలేసి ఎలా ఇండస్ట్రీకి వెళ్తావు అని ప్రశ్నించిన వారికి సమాధానం ఇచ్చాడు. ఒకప్పుడు బిశ్వ కళ్యాణ్ రాత్ ఆస్తి 15 నుండి 20 లక్షల రూపాయలు ఉండేది. కానీ ఇప్పుడు ఇతగాడి ఆస్తి కోటి రూపాయలకు చేరుకుంది. ఈ మధ్య కాలంలో యూట్యూబ్ ద్వారా బాగా పాపులారిటీని సొంతం చేసుకోవడంతో పాటు స్టేజ్ షో లు



చేస్తూ మంచి ఇమేజ్ ను రాబట్టుకున్నాడు. అందుకే ఇప్పుడు కామెడీ స్టార్ గా నిలిచి పోయాడు. ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ కాస్త ఇప్పుడు కామెడీ స్టార్ అవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించడంతో పాటు అతడి పట్టుదలకు.. అతని పై అతనికి ఉన్న నమ్మకంకు హ్యాట్సాప్ చెప్పకుండా ఉండలేం.

# ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ మల్టీస్టారర్ ?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క ఈ సినిమా గురించి ఏదొక రూమర్ వినిపిస్తూనే ఉంది. తాజాగా మరో కొత్త రూమర్ వైరల్ అవుతుంది. ఈ సినిమా మల్టీస్టారర్ అని.. ఎన్టీఆర్ తో పాటు మరో పాన్ ఇండియా స్టార్ కూడా ఈ సినిమాలో నటిస్తాడని.. అలాగే ప్రశాంత్ నీల్ ఈ సినిమాని రెండు పార్ట్స్ గా తీస్తున్నాడని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంత



నిజం ఉందో తెలియదు. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన ప్రియాంక చోప్రా నటించబోతుంది అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నిజానికి ఈ సినిమాకి సంబంధించి ఇంకా నటీనటుల ఎంపిక జరగలేదు. కాకపోతే.. ఈ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ రాసిన కథలో హీరోయిన్ పాత్ర చాలా కీలకం అని.. అందుకే ఆ పాత్రలో స్టార్ హీరోయిన్నే తీసుకోనున్నాడు. ఇక ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్టు రాశారట. ఇండియా – పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే అడ్వెంచర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.

# బుచ్చిబాబు – చరణ్.. రిలీజ్ ఎప్పుడంటే..

ఇక మొత్తానికి బుచ్చిబాబు అయితే అనుకున్న కథను పర్ఫెక్ట్ గా స్క్రిప్ట్ తో సహా రెడీ చేసుకున్నాడు. దాదాపు షూటింగ్ కు సంబంధించిన ప్లానింగ్ కూడా రెడీ అయింది. ప్రస్తుతం నటీనటులను ఫైనల్ చేసే పనిలో దర్శకుడు బిజీగా ఉన్నాడు. ఉప్పెన సినిమాతో 100 కోట్ల మార్కెట్ ను సంపాదించిన దర్శకుడు బుచ్చిబాబు ఆ తర్వాత మైత్రి మూవీ మేకర్స్ నుంచే చాలా రకాల ఆఫర్స్ అందుకున్నాడు. అతను అనుకుంటే మరొక రెండు సినిమాలు ఈపాటికి పూర్తిచేజ్ చాన్స్ అయితే ఉండేది. కానీ ఆ లా కాకుండా బుచ్చిబాబు నెక్ట్స్ సినిమాను అగ్ర హీరో తోనే చేయాలని చాలా బలంగా ఫిక్స్ అయ్యాడు. జూనియర్ ఎన్టీఆర్ తో చాలా రోజుల పాటు చర్చలు జరిపాడు. కానీ ఆ కథ ఫిక్స్ కాలేదు. ఇక మొత్తానికి రామ్ చరణ్ తోనే మరోసారి




చర్చలు జరిపి గ్రీన్ సిగ్నల్ అందుకున్నాడు. ఇక కథ బాగా నచ్చడంతో రామ్ చరణ్ తేజ్ కూడా ఎక్కువ సమయం తీసుకోకుండా వీలైనంత త్వరగా రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టాలి అని అనుకున్నాడు. RC 16 అనే వర్కింగ్ టైటిల్ తో సినిమా పనులను కొనసాగించనున్నారు. కానీ మధ్యలో గేమ్ చెంజర్ సినిమా కారణంగా రామ్ చరణ్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఎందుకంటే బుచ్చిబాబు సెట్ చేసుకున్న కథ ప్రకారం సరికొత్త బాడీ లాంగ్వేజ్ తో పాటు గెటప్ కూడా మార్చాల్సి ఉందట. కాబట్టి హెయిర్ స్టైల్ తో పాటు ఫిట్నెస్ విషయంలో కూడా మార్పులు చేయడం కోసం మరికొంత సమయం అయితే తీసుకున్నారు. ఇక మొత్తానికి బుచ్చిబాబు అయితే అనుకున్న కథను పర్ఫెక్ట్ గా స్క్రిప్ట్ తో సహా రెడీ చేసుకున్నాడు. దాదాపు షూటింగ్ కు సంబంధించిన ప్లానింగ్ కూడా రెడీ అయింది. ప్రస్తుతం నటీనటులను ఫైనల్ చేసే పనిలో దర్శకుడు బిజీగా ఉన్నాడు. ఇక రెండు నెలలపాటు సినిమాపై వర్క్ షాప్ కూడా నిర్వహించాలి అని దర్శకుడు ఫిక్స్ అయ్యాడు. అయితే రెగ్యులర్ షూటింగ్ మాత్రం ఈ ఏడాది డిసెంబర్లో మొదలు పెట్టాలని చూస్తున్నారు. ఆలోపు రామ్ చరణ్ తేజ్ గేమ్ చెంజర్ సినిమా పనులన్నీ కూడా ఫినిష్ చేసుకోవాలని ఆలోచిస్తున్నాడు. ఇక RC 16 సినిమా షూటింగ్ కోసమే దాదాపు ఏడాది పాటు సమయం పట్టే అవకాశం ఉంది. ఇక సినిమా విడుదల అనేది వచ్చే ఏడాది ఉండకపోవచ్చు. 2025 లోనే RC16 ని థియేటర్ల లోకి తీసుకువచ్చే అవకాశం అయితే ఉంది. ఇక విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా కథ ఉండబోతోంది. సీనియర్ నటి లయ ఒక ముఖ్యమైన పాత్రలో నటించనుందని సమాచారం.

# ఓవర్సీస్ లో “ఓజి” కి డబుల్ మార్జిన్ డీల్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా అలాగే సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం “ఓజి”. మరి ఈ చిత్రాన్ని మేకర్స్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ చేస్తుండగా ఈ సినిమా ఓవర్సీస్ డీల్ కి సంబంధించి క్రేజీ బజ్ అయితే ఇప్పుడు తెలుస్తుంది. దీనితో ఈ భారీ చిత్రానికి పవన్ గత సినిమా “భీమ్లా నాయక్” కన్నా డబుల్ మార్జిన్ తో భారీ అఫర్ వచ్చినట్టుగా తెలుస్తుంది.మరి భీమ్లా నాయక్ కి అప్పుడు 9 కోట్ల మేర డీల్ జరిగితే ఓజి కి ఇప్పుడు ఏకంగా 18 కోట్ల మాసివ్ డీల్ తో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దక్కించుకున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇది చాలా ఏళ్ల తర్వాత పవన్ నుంచి డైరెక్ట్ చిత్రం కావడంతో ఈ రేంజ్ డీల్ వచ్చినట్టుగా తెలుస్తుంది. ఇక ఈ భారీ చిత్రంలో అర్జున్ దాస్, శ్రేయ రెడ్డి, ఇమ్రాన్ హాష్మీ లాంటి బిగ్గెస్ట్ స్టార్స్ నటిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989